29 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 235 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## క్షేత్రస్థాయిలో బలపడుతున్న బీజేపీ

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 28:**
అదిలాబాద్ జిల్లాలో బీజేపీ పార్టీ క్షేత్రస్థాయిలో మరింతగా బలపడుతోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆసూరి హనుమండ్లు యాదవ్ బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, యేతేంద్రనాథ్ యాదవ్, విద్యానగర్ కాలనీ వాసులు శివకుమార్. శ్రీనివాస్ మేకల ఓం ప్రకాష్. మహేష్. వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి28 వెలుతురు:**
దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంద న్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి



ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు
- దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు
- మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,జనవరి28( వెలుతురు):**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత



పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

**అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,జనవరి28 వెలుతురు:**
మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికా రులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని



## బోధనలో నాణ్యత పెరగాలి

**ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన**

**విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష**

**హైదరాబాద్,జనవరి28 వెలుతురు:**
ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ



## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- విమాన ప్రమాదంలో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

**ముంబై,జనవరి 28 వెలుతురు:**
మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు.



## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జనవరి28 వెలుతురు:**
ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు

## పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

**ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్**

**మెదక్,జనవరి28( వెలుతురు):**
ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరీబోళ్లను కష్ట దుతున్నారని అన్నారు.



## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ**

**30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం**

**హైదరాబాద్,జనవరి28( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు



సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు.

# జైళ్లలో సంస్కరణలు, బలోపేతంపై కేంద్రం ఫోకస్

- జైళ్ల ఆధునీకరణ, హైసెక్యూరిటీ జైళ్ల నిర్మాణం కోసం రూ.950 కోట్ల కేటాయింపు
- పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఏటా రూ.20 కోట్లు కేటాయింపు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**విశాఖపట్నం వెలుతురు జనవరి 28:**
దేశవ్యాప్తంగా జైళ్ల బలోపేతంతోపాటు ఆయ జైళ్లను సంస్కరించి ఖైదీల్లో మార్పు



తీసుకురావడంపై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు కింద రూ.950 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.. హై-సెక్యూరిటీ జైళ్లతోపాటు ఆయా జైళ్లలో భద్రతా మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలోని సాయిప్రియా రిసార్ట్స్ రెండ్రోజులపాటు నిర్వహించిన "జైలు అధికారుల 9వ జాతీయ సమ్మేళం' కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీపీఆర్ డీ డైరెక్టర్ అలోక్ రంజన్, ఏపీ జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్, ఉన్నతాధికారులు రవి లోకు, జితేంద్ర మీనా, తెలంగాణ జైళ్ల డీజీ సౌమ్య



# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. మొత్తం 35 అంశాలపై చర్చ

- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ
- టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ
- అమరావతి పరిధిలో భూములులేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్లు
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్

**అమరావతి,జనవరి 28 వెలుతురు:**
ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

- శాంతిభద్రతలు కుప్పకూలాయి
- బరితెగింపులకు అడ్డుకట్ట లేకుండా పోయింది
- రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై జగన్ ఆగ్రహం
- ఇలాంటి ఘటనలు సాగుతున్న చర్యలు లేవంటూ విమర్శలు

**అమరావతి,జనవరి28 వెలుతురు:**
రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతి





## ి తాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

- పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన డిప్యూటి సిఎం పవన్

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

భద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్‌రాజ్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు, మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదన్నారు. బరితెగింపునకు అడ్డుకట్ట లేకుండా పోయింది. విచ్చలవిడితనం ఊహించని స్థాయికి చేరింది అంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి దిగజారారో అర్థం కావడం లేదని విమర్శించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టాడని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే వేధింపులు భరించలేక ఒక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, సత్యవేడు ఎమ్మెల్యే మహిళపై అత్యాచారం చేసి అధికార బలంతో కేసును క్లోజ్ చేయించుకున్నారని జగన్ పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఫిర్యాదు చేసిన బాధిత మహిళను అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారాన్నీ ఆయన ప్రస్తావించారు. ఇక, చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయని, మూడు బ్జడెట్లు పెట్టినా ప్రజలకు ఒక్క మంచిపని కూడా జరగలేదని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రతి హామీని అమలు చేశామని గుర్తుచేశారు. కోవిడ్ వంటి సంక్షోభంలోనూ ఏ పథకాన్నీ నిలిపివేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దయ్యాయని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అబద్ధాలని తేలిపోయాయని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల నుంచీ మద్యం వరకు ప్రతి రంగంలోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేశామని, అందులో రూ.2.73 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకో,పంచుకో,తిను' అన్న విధానమే ప్రస్తుతం నడుస్తోందని ఆరోపించారు జగన్.. ఇసుక, మద్యం, ఖనిజాల రంగాల్లో విస్తృత అవినీతి జరుగుతోందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం చంద్రబాబు మరియు ఆయన అనుచరుల జేబుల్లోకి వెళ్తోందన్నారు. బెల్టుషాపులు, మద్యం షాపులు అధికార పార్టీ నేతల ఆధీనంలో ఉన్నాయని విమర్శించారు జగన్.. గత ఎనిమిది త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చదువులు మానేస్తున్నారని, వసతి దీవెన నిధులు విడుదల కాలేదన్నారు. గోరుముద్ద పథకంలో నాణ్యత లోపించడంతో హాస్టళ్లలో కల్తీ ఆహారం వల్ల ప్రాణాలు పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యమైందని, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యూరియా కూడా అందుబాటులో లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజల మధ్యే ఉంటూ 150 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపడతానని జగన్ ప్రకటించారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తామని, జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈసారి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

**న్యూఢిల్లీ,జనవరి28 వెలుతురు:**

ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక - 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలిరోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి మంత్రిగారు ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

**- వాగులో భక్తుల పుణ్య స్నానాలు**

**ములుగు,జనవరి28( వెలుతురు):**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో 'పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ్ర÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ్ర÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్‌టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. మొత్తం 35 అంశాలపై చర్చ

చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రధానంగా పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చించారు. పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం ఇచ్చింది. అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం ఇచ్చారు. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచచ్చింది. తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన అనుమతులను రద్దు చేసి, కొత్తగా బిడ్‌లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం ఇచ్చింది. ఇకపోతే నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ పక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ÷ఎన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి. సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు. ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యారు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు.

మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని.. బల్దియాల్లోనూ అత్యధిక స్థానాలు గెలుస్తా మని ధీమా వ్యక్తం చేశారు. 'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవంలో చర్చించాం.నిజామాబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు. ప్రజాధరణ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవ చేయాలని కోరుకునేవారు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువమంది మున్సిప ల్ టికెట్లను ఆశిస్తారు అందులో తప్పులేదు. ఆ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక శా సనసభ్యులు సమష్టిగా నిర్ణయం తీసుకొని గెలుపు అవకాశాలు ఉన్న వారికి టికెట్లు కేటాయిస్తరు. సింగరేణి టెండర్ల అంశంలో పూర్తి ఆధారాలతో స్పష్టత ఇచ్చాను. ఇంకా అందులోనే తిరుగుతాను అంటే వాళ్ల కర్మ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. రేర్, క్యూర్ ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం' అని తెలిపారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటివేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ః.ఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.

## పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

గరిబోళ్ళకోసం సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉన్నపుడు పనికి ఆహార పథకం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరపురంలో అన్ని ఇళ్లకు తాళాలు ఉంటే...సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ కు చెప్పి పనికి ఆహార పథకాన్ని మొదలు పెట్టారని చెప్పారు. గ్రామ జనం పటిష్టంగా ఉంటే గ్రామాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. కానీ మోడీ, అదానీ, అంబానీల కోసం పనికి ఆహర పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పనికి ఆహర పథకం కోసం సోనియా గాంధి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫిబ్రవరి నాటికి గ్రామీణ ఉపాధీ హామీ పథకం తీసుకొచ్చి 20 ఏళ్లు పూర్తవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గరిబోళ్ల పార్టీ, ఎస్సీ,ఎస్టీ ,బీసీల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. మోడీకి వ్యతిరేకంగా గ్రామాల్లో మహిళలు ముందుకు సాగాలని మహేష్ కుమర్ పిలుపునిచ్చారు.

# మూడేళ్లు పూర్తి చేసుకున్న భారత్ జోడో యాత్ర

భారత్ జోడో యాత్ర భారత దేశ ప్రజలను ఏకం చేయడంతో పాటు వారి సమస్యలను వినడం, వాటి పరిష్కారానికి చేయాల్సిన చర్యలు, పోరాటాలే లక్ష్యంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎల్ఓపి నాయకుడు మరియు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో భారత్ జోడో యాత్ర దేశ వ్యాప్తంగా విజయవంతంగా చేపట్టాడు. 'ఒక అడుగు నీది, ఒక అడుగు నాది.. యాత్రలో చేరి మనమందరం భారత్ను ఏకం చేద్దాం' అనే నినాదంతో నిర్వహించిన భారత్ జోడో యాత్ర 2026 జనవరి 30 నాటికి మూడేళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ యాత్ర దాదాపు 150 రోజులు 4080 కిలో మీటర్లు 12 రాష్ట్రాలలో విజయవంతంగా కొనసాగింది.







భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ మతతత్వ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేయాలనే లక్ష్యంతో 2022 సెప్టెంబరు 7న ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ అధ్వర్యంలో కన్యాకుమారిలో భారత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ యాత్రకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో 2022 ఆగస్టు 23న ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో "భారత్ జోడో యాత్ర" లోగో, ట్యాగ్లైన్, వెబ్సైట్ను ప్రారంభించింది. ఐదు నెలల్లో 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 4080 కిలోమీటర్ల పొడవున యాత్రసాగింది. ప్రతిరోజూ 20–25 కి.మీ పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ లిభారత్ జోడో యాత్రలి' తమిళనాడు కన్యాకుమారిలో ప్రారంభమై, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్ వరకు యాత్ర కొనసాగింది.

దేశ ఐక్యత కోసం విభిన్న కులాల, మతాల, జాతుల, సంస్కృతులు, సాంప్రదాయాలను గౌరవిస్తు, ఒకవైపు పచ్చని అడవులు , మరోవైపు జీవనదులు పారుతున్న దేశంలో భిన్నత్వంలో ఏకత్వమే కాకుండా ఏకత్వంలో భిన్నత్వం కూడా మన దేశ లక్షణమే అని చెప్పారు. భారతదేశ చరిత్రలో గాంధీ కుటుంబం త్యాగాల గురించి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. భారతదేశ స్వాతంత్రం పోరాటంతో పాటు, జైలుకు వెళ్లిన గొప్ప మనిషిగా, దేశానికి స్వాతంత్రం వచ్చిన వెంటనే తొలి ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టరు. బ్రిటిష్ వారు ఆనాడే దేశాన్ని సర్వం దోచుకెల్లగా ఎంతో ఇబ్బందికర ఆర్థిక పరిస్థితుల్లో వున్న దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రధానిగా ఆయన ఎన్నో సంస్కరణలు తెచ్చి దేశంలో వైజ్ఞానిక విప్లవం తీసుకోచ్చారు.

అదేవిధంగా ఖలిస్తాన్ దారులను ఎరువేయడంతో 33 తూటాలకు బలైన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ. అదేవిధంగా వైజ్ఞానిక రంగానికి నెహ్రూ మొదట బాటలు వేస్తే శాస్త్ర సాంకేతిక రంగాన్ని దేశంలో పరుగులు పెట్టించిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎల్.టి.టీ తీవ్రవాదుల చేతిలో దేశం కోసం ప్రాణాలు కోల్పోయాడు. దేశ అభివృద్ధి కోసమే సోనియా గాంధీ ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చిన త్రుణప్రాయంగా వదులుకొని ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ కు అధికారాన్ని కట్టబెట్టారు. అదే విధంగా 2009లో రాహుల్ గాంధీ కూడా ప్రధానమంత్రి అవకాశం వచ్చినా ఆయన కూడా ఆ పదవిని తీసుకోలేదు. త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబంగా ఈ సందర్భంగా గుర్తు చేసుకోక తప్పదు.

ఆనాటి పరిస్థితులు ఇప్పుడు లేవు నేరుగా ప్రజల్లోకి వెళ్లి వాళ్ల కష్టసుఖాలను తెలుసుకునేందుకు యువ నాయకుడు, పార్లమెంట్ ప్రతి పక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఈ యాత్రలో దేశంలోని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలు, వెనుకబడిన అగ్రకుల పేదలు, విద్యార్థినీ, విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, మేధావులు, కవులు కళాకారులు, జర్నలిస్టులు, అసంఘటిత కార్మికులు, మాజీ సైనికులు, వృద్ధులు, నిరుద్యోగులు, ట్రాన్స్ జెండర్లతో పాటు చిన్నారులు కూడా ఈ యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. ఒకవైపు వర్షం, ఎండ, చలి మంచు ప్రతికూల వాతావరణాలను తట్టుకొని జోడయాత్ర కొనసాగించారు.

కన్య కుమారిలోని వివేకానంద ముందుగా దర్శించి అక్కడినుండి మహాత్మా గాంధీ ధాన్య మందిరం, కామరాజు నాడర్, పెరియార్, నారాయణ గురు, పూలే, అంబేద్కర్ లను స్మరిస్తూ లినఫరత్ చోడోలి మొహబ్బత్ కా దుకాన్ ఖోలె లి అనే నినాదం ఇచ్చారు. రాహుల్ గాంధీ లక్షలాది మందిని కలవడమే కాకుండా వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రజల సాధకబాధకాలు తెలుసుకునేందుకు, శాంతి–సామరస్యాలతో కూడిన న్యూ–విజన్ ఆఫ్ ఇండియాను తెచ్చేందుకు తాము యాత్ర చేపట్టినట్టు రాహుల్ గాంధీ చెప్పారు.

*తెలంగాణాలో..*

కర్ణాటకలోని రాయచూర్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా గూడబల్లూరు సమీపంలోని కృష్ణ చెక్పోస్టు వద్ద 2022 అక్టోబరు 23న ఉదయం 10 గంటలకు రాహుల్ గాంధీ తెలంగాణా రాష్ట్రంలో అడుగుపెట్టి నవంబరు 4న మద్నూర్ మీదుగా తెలంగాణలో యాత్ర కొనసాగించి మహారాష్ట్రలోకి అడుగుపెట్టాడు. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రామిడి వెంకట రామారెడ్డి, డాక్టర్. తేజావత్ బెల్లయ్య నాయక్, అనులేఖ భూష, సంతోష్ కోల్ కొండ, డాక్టర్. కేతూరి వెంకటేష్, లతో పాటు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓ బి సి, మైనార్టీ, సేవాదళ్, మహిళ నాయకులు, కార్యకర్తలతో పాటు కిసాన్ సెల్ నాయకులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర చరిత్రలో మైలు రాయిగా నిలిచి పోతుంది.

ఈ యాత్రలో రాహుల్ గాంధీతో పాటు శ్రీమతి సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, దేశంలోని అన్ని రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర నాయకులతో పాటు జోడో యాత్ర కన్వీనర్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మాజీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్, జోడో యాత్ మీడియా చైర్మన్ జైరాం రమేష్ ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, కొప్పుల రాజు సారు,మీనాక్షి నటరాజన్, సచిన్ రావు, సచిన్ పైలట్, ఆనాటి తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షులు వి హన్మంత్ రావు, మాజీ పీసీసీ అధ్యక్షులు & మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజా నరసింహ, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వంశీ చంద్ రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యేలు, మణిశంకర్ అయ్యర్ ఆనాటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజానాథ్, కేంద్ర మాజీమంత్రి జేడీ శీలం, కన్హయ్య కుమార్, చాంది ఊమెన్ తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**- డా. కేతూరి వెంకటేష్**
భారత్ యాత్రి
ఏఐసీసీ జాతీయ ఓబీసీ నాయకులు
Ph:9848419696.

## 'వైష్ణవ జన తో' తెలుగు వెర్షన్ను 'గాంధీ మార్గం' ను నాటక రూపంలో ప్రదర్శించిన సీబీసీ

**- స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లో 'గాంధీ మార్గం' కార్యక్రమాన్ని నిర్వహించిన సీబీసీ**





**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), తిరుమలగిరి లోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సహకారంతో బుధవారం రోజున గాంధీ మార్గం అనే కార్యక్రమం ద్వారా 'వైష్ణవ జన తో' భజనను నాటక రూపంలో ప్రదర్శించింది. ప్రదర్శన అనంతరం పెద్దఎత్తున విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మాగాంధీ ఆశయ స్ఫూర్తితో విలువలతో కూడిన జీవన విధానాన్ని ప్రోత్సహించటం దీని లక్ష్యం. ఈ కార్యక్రమంలో సీబీసీ సీనియర్ అకౌంట్స్ అధికారిణి మంగళ, ఇతర అధికారులు మరియు సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 5, 2026 వరకు హైదరాబాద్లోని వివిధ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాల్లో ఇటువంటి కార్యక్రమాలను సీబీసీ నిర్వహించనుంది.

## 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఖాదీ త్రివర్ణ పతాకం రన్ ఆఫ్ కచ్లో ఆవిష్కరణ



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26, 2026:**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MSME), భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (KVIC) గుజరాత్లోని రన్ ఆఫ్ కచ్లోని ధోర్డోలో ప్రపంచంలోనే అతిపెద్ద ఖాదీ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించింది. ప్రఖ్యాత తెల్లని ఉప్పు ఎడారి నేపథ్యంగా నిలిచిన ఈ విశాల ఖాదీ త్రివర్ణ పతాకం దేశభక్తి, స్వావలంబన మరియు భారతదేశం యొక్క సమృద్ధ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచింది. భారత సైన్యం మరియు సరిహద్దు భద్రతా దళం (BSF) సిబ్బంది పూర్తి సైనిక గౌరవాలతో పతాకాన్ని ప్రతిష్ఠించి వందనం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది ఖాదీ కళాకారులు వీడియో సందేశాల ద్వారా త్రివర్ణ పతాకానికి వందనం చేస్తూ వర్చువల్గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక నూతన జాతీయ రికార్డు కూడా నెలకొంది. అలాగే, గ్రామోద్యోగ వికాస్ యోజన (GVY) కింద గుజరాత్కు చెందిన ఖాదీ కళాకారులకు పరికరాలు మరియు టూల్కిట్లు పంపిణీ చేయబడాయి. KVIC చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్, భారత సైన్యానికి చెందిన వీరమరణం పొందిన సార్జెంట్ మురళీధర్ భార్య శ్రీమతి రాజకుమారిని సత్కరించి, ఆమె త్యాగం మరియు దేశ సేవకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం భుజ్ భూకంపం 25వ వార్షికోత్సవాన్ని కూడా స్మరించుకుంటూ, కచ్ ప్రాంతం చూపిన ధైర్యం మరియు పునర్నిర్మాణ ప్రయాణాన్ని గుర్తు చేసింది.

## దేశ రాజకీయాలకు తీరని లోటు అజిత్ పవార్ గారి దుర్మరణంపై డా. రేఖ బోయలపల్లి తీవ్ర సంతాపం



**హైదరాబాద్, వెలుతురు జనవరి 28:**
మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ అజిత్ పవార్ గారు ఈరోజు ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాలకు తీరని లోటు అని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజాసేవలో అంకితభావం, పరిపాలనలో దృఢత్వం, రాజకీయాల్లో ధైర్యసాహసాలు ఇవే అజిత్ పవార్ గారి వ్యక్తిత్వానికి ప్రతీకలని ఆమె పేర్కొన్నారు. "దృఢ సంకల్పంతో, స్పష్టమైన పరిపాలనా దృక్పథంతో ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన మహానాయకుడు అజిత్ పవార్ గారు. ఆయన సేవలు మహారాష్ట్ర అభివృద్ధికి, దేశ రాజకీయాలకు చిరస్మరణీయం. ఆయన ఆకస్మిక మృతి దేశానికి తీరని లోటు," అని డా. రేఖ అన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇతర అమాయకుల కుటుంబాలకు కూడా ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "ఈ కఠిన సమయంలో బాధిత కుటుంబాలకు భగవంతుడు ధైర్యం, స్థైర్యం ప్రసాదించాలని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను," అని పేర్కొన్నారు. **– ఓం శాంతి.**

## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

**- 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి 28( వెలుతురు):**
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**ములుగు,జనవరి28 వెలుతురు:**
సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు

**- అఫిడవిట్లో స్పీకర్కు వివరించిన దానం నాగేందర్**



**హైదరాబాద్,జనవరి28( వెలుతురు):**
తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్పై, ఆయన స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్ను కొట్టి వేయాలని స్పీకర్ను కోరారు. అఫిడవిట్లో దానం నాగేందర్ తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా తనకు అందలేదని స్పష్టం చేశారు. మార్చి 2024లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన విషయాన్ని అంగీకరించినప్పటికీ, అది పూర్తిగా వ్యక్తిగత హోదాలో జరిగినదేనని చెప్పారు. ఒక పార్టీ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరవడమే ఫిరాయింపుగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు. మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావించడం అనుచితమని, ఆ నిర్ధారణకు చట్టపరమైన ఆధారాలు లేవని చెప్పారు. అనర్హత పిటిషన్ రాజకీయ ప్రయోజనాల కోసం దాఖలు చేయబడిందని వాదించిన దానం నాగేందర్, పిటిషన్లో బలం లేదని, అందువల్ల దానిని కొట్టి వేయాలని స్పీకర్ కోర్టును కోరుతూ తన అఫిడవిట్ను ముగించారు.

## నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

- రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి విజ్ఞప్తి మేరకు రాక



**హైదరాబాద్,జనవరి28 వెలుతురు:**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారలక్క జాతరకు గురువారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం గారు పాల్గొని పూజలు నిర్వహించనున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో జరిగిన గిరిజన గ్రామీణ వైద్య సహకారుల సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# సంపాదకీయం.. బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.





## ఇయూ ఒప్పందంతో ఆక్వారంగానికి ఎంతో మేలు



**అమరావతి,జనవరి28( వెలుతురు):**
ఈయూతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు రంగాలకు ప్రయోజనం దక్కనుంది. ఈయూ దేశాల్లో సుంకాలను గణనీయంగా తగ్గించడంతో ఇక్కడి నుంచి ఎగుమతులు పెరగనున్నాయి. తెలంగాణకు సంబంధించి కీలకంగా ఉన్న ఫార్మా, ఎలకట్‌రానిక్స్, ఇంజనీరింగ్ పరికరాలు, వస్త్ర పరిశ్రమలకు.. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులు, రసాయనాలు, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రయోజనం కలగనుంది. అంతేగాకుండా ఇరు రాష్ట్రాల్లోని ఫార్మా సంస్థలకు మందుల ముడి పదార్థాలు యూరోపియన్ దేశాల నుంచి తక్కువ ధరకే అందుతాయి. ప్రధానంగా ఇంతకాలం అమెరికా సుంకాలతో ఆక్వా రంగం కుదేలయ్యింది. ఇప్పుడు చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులను మనం స్వేచ్ఛా ఎగుమతి చేసుకునే వీలు కలుగుతుంది. ఈ ఒప్పందంతో ఎపికి లబ్ది చేకూరుతుందని ఇక్కడి నేతలు అంటున్నారు.

## కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు

**- శ్రీనగర్‌కు పలు విమానాలు రద్దు**




**శ్రీనగర్,జనవరి28( వెలుతురు):**
జమ్మూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గండేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.

# పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

**- రూ.3,220 మేర పెరిగిన బంగారం**

**- పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి**

**- ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ**

**ముంబై,జనవరి28( వెలుతురు):**
బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ. 3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ. 10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక



కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొనుగోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట. ఇదంతా ఫోమో వల్ల క్రియేట్ అయిన అనవరసరపు రేట్ల ర్యాలీ అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. వెండి ధరలు పెరుగుతున్నాయని ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని హెచ్చరించారు. వెండికి ఒక భయంకరమైన చరిత్ర ఉందని.. గతంలో ధరలు పడిపోయినప్పుడు దాదాపు 80-90 శాతం విలువను కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ధరలను పైపైకి నెడుతున్నాయని హెచ్చరించారు. వెండి ధరలు ప్రస్తుతం ఒక మ్యాడ్నెస్ స్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు. పారిశ్రామిక అవసరాల కంటే పెట్టుబడిదారుల అత్యుత్సాహమే ధరలను నడిపిస్తోంది. కాబట్టి ఈ దశలో వెండిని కొత్తగా కొనడం కంటే, మార్కెట్ గమనాన్ని పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీ రిస్క్ ఆధారంగా ఎంత వరకూ నష్టాన్ని తట్టుకోగలరో గమనించి లెక్కలు వేసుకుని ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు.

# సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు

**- అనేకులు విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో మృతి**

**న్యూఢిల్లీ,జనవరి28( వెలుతురు):**
అనేకమంది రాజకీయ ప్రముఖులు వివిధ సందర్భాల్లో విమాన లేదా హెలికాప్టర్ ప్రమాదాల్లో దుర్మరణం చెందారు. సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు అనేకులు దుర్మరణం చెందారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. ఉదయం 8:45 గంటల ప్రాంతంలో పవార్, అతని బృందం ప్రయాణిస్తున్న విమానం బారామతిలో అత్యవసరంగా ల్యాండ్ కావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఇంతకు ముందు కూడా పలువురు రాజకీయ నాయకులు విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. గతేడాది అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. 68 ఏళ్ల రూపానీ యూకేలోని తన కుటుంబాన్ని కలవడం కోసం ఆ విమానం ఎక్కారు అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ఏప్రిల్ 30, 2011న హెలికాప్టర్



కూలిపోవడంతో మరణించారు. చైనా సరిహద్దుకు సమీపంలోని మారుమూల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలను గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 2, 2009న నల్లమల కొండలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. విస్తృతంగా గాలించడంతో ఒకరోజు తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. పారిశ్రామికవేత్త, హర్యానా విద్యుత్ మంత్రి ఓపీ జిందాల్, మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కుమారుడు, మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్ మార్చి 31, 2005న ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. మేఘాలయ గ్రామీణాభివృద్ధి మంత్రి సిప్రియన్ సంగ్మా 2004లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. 2004, సెప్టెంబర్ 22న గౌహతి నుంచి షిల్లాంగ్ వెళ్తున్న హెలికాప్టర్ బారపాణి సరస్సు సమీపంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో సంగ్మాతో పాటు మరో తొమ్మిది మంది మరణించారు. లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగి మార్చి 3, 2002న ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. యాంత్రిక లోపం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు తేల్చారు. గ్వాలియర్ రాజ కుటుంబ సభ్యుడు, ప్రముఖ జాతీయ నాయకుడు మాధవరావు సింధియా సెప్టెంబర్ 30, 2001న ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి జిల్లాలో తన చార్టర్డ్ విమానం కూలిపోవడంతో మరణించారు. కాన్పూర్‌లో ఒక ర్యాలీలో ప్రసంగించడానికి ఆయన వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇందిరా గాంధీ కుమారుడు, జాతీయ రాజకీయాల్లో కీలక నాయకుడిగా చెలామణి అయిన సంజయ్ గాంధీ జూన్ 23, 1980న తాను నడుపుతున్న రెండు సీట్ల విమానం కూలిపోవడంతో మరణించారు. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.


## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దానం, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్.





**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
హిమాయత్ నగర్ డివిజన్ లోని బగ్గిఖానా, కింగ్ కోటి , షేర్ గెట్ లో నూతన సీసీ రోడ్ల పనులను ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం రోజున ప్రారంభమయ్యాయి.ఈ పనులకు సంబంధించి దాదాపు 90 లక్షల బడ్జెట్తో పనులు పూర్తి అవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, అశోక్, ప్రసాద్, ప్రభాకర్, యాదగిరి, సమీర్ కొరబి, పూర్ణచందర్, జోసఫ్, బాలకిషన్, మన్సూర్, సోహెల్, ముజఫర్, మాధవి, అఫ్సర్ భాయ్, హాసన్ ఖాద్రీ, జాకీ, ఫారుక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ కు చిత్రపటాన్ని బహూకరించిన మురళీ మోహన్ రాజు



**వెలుతురు, హైదరాబాద్ జనవరి 28 :**
తేనెటి విందు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్ర దేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో విజయవాడలోని లోక్ భవన్ నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ తేనేటి విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, యువ రచయిత, కవిరాజు, మురళీమోహన్ రాజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో యువతకు ఉపయో గపడే ఎన్నో స్ఫూర్తి దయాకమైన సాహి త్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గవ ర్నర్ తేనేటి విందులో పాల్గొని గవర్నర్ చిత్రపటాన్ని మురళీ మోహన్ రాజు చేతులమీదుగా బహూకరించిన్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపము ఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ ఇన్చార్జిగా ఉన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ బిడ్డ రుద్ర సంతోష్ ని కాదని అగ్రకులానికి చెందిన అమిత్ రెడ్డికి ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి ??




**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వార్ రూమ్ ఇంచార్జి గా కొనసాగుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ ను కాదని మళ్ళీ మున్సిపల్ ఎన్నికల కోసం వార్ రూమ్ చైర్మన్ గా గుత్తా అమిత్ రెడ్డి నియమించడంలో కాంగ్రెస్ పార్టీ ఆంతర్య మేమిటని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆన్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏఐసీసీ నుండి వార్ రూమ్ ఇంచార్జిగా నియమితులైన రుద్ర సంతోష్,అప్పటి నుండి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో, ప్రతిష్టాత్మకమైన కులగణన,రాష్ట్ర క్యాడర్ కో ఆర్డినేషన్ చేస్తూ సమర్థవంతంగా ఇందిరా భవన్ లోని కనెక్ట్ సెంటర్ ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర - జిల్లా నాయకులతో కలిసి అనునిత్యం పార్టీ కోసం పనిచేస్తున్న బిసి బిడ్డ రుద్ర సంతోష్ ఉండగా మళ్ళీ అమిత్ రెడ్డిని నియమించడం బీసీలను అవమానపరచడమేని దీనికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జవాబు చెప్పాలన్నారు.

## క్యాట్ లెవెల్ 2 ఒలంపియాడ్ లో ప్రతిభ కనబరిచిన తార్నాక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు

**- అభినందన తెలియజేసిన ఏజిఎం మొగల్నూర్ మొహమ్మద్ ఆలీ, ప్రిన్సిపల్ ప్రశాంతి**



**తార్నాక వెలుతురు జనవరి 28:**
శ్రీ చైతన్య స్కూల్ తార్నాక బ్రాంచ్ విద్యార్థులు ఖూరు క్యాట్ లెవెల్-2 ఒలింపియాడ్ పరీక్షలో ఉన్నత ప్రతిభ కనబరిచారు. ఖూరు క్యాట్ లెవెల్ పరీక్షలో మొత్తం 87 మంది విద్యార్థులు పాల్గొనగా ఏడుగురు విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు మెడల్ మరియు ప్రశాంసాపత్రాలు లభించాయి. 25 మంది విద్యార్థులకి మెడల్ మరియు ప్రశాంసాపత్రాలు, 33 మంది విద్యార్థులకి ప్రశంసాపత్రాలు లభించాయి. ఇప్పటికి ఎప్పటికి ఒలింపియాడ్ రారాజు శ్రీ చైతన్య విద్యాసంస్థలు అని పాఠశాల నారాయణగూడ జోన్ ఏజిఎం మొగల్నూర్ మొహమ్మద్ ఆలీ గారు అన్నారు. చక్కటి శిక్షణ, నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయుల భోదన వలనే ఇలాంటి ఉత్తమమైన ఫలితాలు సాధ్యమైనాయని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రశాంతి గారు అన్నారు. ఈ బహుమతుల ప్రధానోత్సవంలో ఆర్ ఐ వెంకటేష్ గారు జోనల్ కో ఆర్డినేటర్స్ పుల్లారావు గారు, రాజేంద్రప్రసాద్ గారు, డీన్ సృజన్ , సి ఇంచార్జ్ కనకరాజు ఒలింపియాడ్ ఇంచార్జ్ జ్యోత్స్న ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాగజ్ ఘట్ గ్రామంలో మాజీ సర్పంచ్ కందుకూరి జగన్ తల్లి సాలమ్మ అనారోగ్యంతో మృతి

**- సాలమ్మ మృతదేహంపై పూలమా లేసి నివాళులర్పించిన ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి 28:**
మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాజీ సర్పం చ్ కందుకూరి జగన్ తల్లి సాలమ్మ అనారోగ్యంతోమృతి చెందిన విషయం తెలుసుకొని కాగజ్ ఘాట్ గ్రామంలో జగన్ నివాసానికి చేరుకొని కందుకూరి సాలమ్మ మృతదేహంపైపూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చితన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసిన ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఈసీనియర్ నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీచైర్మ న్ మర్రి నిరంజన్ రెడ్డి ఈకార్యక్రమంలో కాగజ్ ఘట్ సర్పంచ్ బాకారం శిల్పవెంకటనరసింహారెడ్డి మంచాల మండలంఎంపీటీసీల ఫోరం మాజీ మండలఅధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి మంచాల సహకారసంఘం డైరెక్టర్లు జెనిగే వెంకటేష్ యాదవ్ పంది రమేష్ నాయకులు ఏర్పుల వినయ్ ఇబ్రహీం జంగయ్య పరమేష్ యాదవ్ శేఖర్ భాస్కర్ బంధు మిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎలక్ట్రిషన్ డే మరియు థామస్ అల్వా ఎడిసన్ ఘనగా జయంతి వేడుకలు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్క్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ చౌరస్తాలోని సుధాకర్ వైర్స్ అండ్ కేబుల్స్ పివిసి వారి సహకారంతో ఒక హోటల్లో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ ఎడిసన్ బల్బును కటిపెట్టిన కారణంగా ప్రయివేటు ఎలక్ట్రికల్ కార్మికులు ఆ బల్బుని వెలిగించే పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వృత్తి పరంగా గుర్తింపు కోసం ఐక్యతను తెలియజేయట కోసం ఈ ఎలక్ట్రిషన్ డేను ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్లు గుర్తింపు లేక చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఎలక్ట్రిషియన్ వైర్ మాన్ తీసుకోవాలని కోరారు. ప్రమాదాలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. ఎలక్ట్రీషియన్ దినోత్సవం. 1986లో, ఆండ్రీ-మేరీ ఆంపియర్ మరణించిన 150 ఏళ్ల తర్వాత, ఫ్రెంచ్ మరియు పోలిష్ ఎలక్ట్రీషియన్ల చొరవతో ఈ




దినోత్సవం ప్రారంభమైంది. ఉ ఇళ్లలో, పరిశ్రమలలో విద్యుత్ భద్రత మరియు సమర్థవంతమైన నిర్వహణకు కృషి చేసే ఎలక్ట్రీషియన్ల సేవలను గౌరవించడం. జనవరి 27వ తేదీన 1880లో థామస్ అల్వా ఎడిషన్స్ పేటెక్టివ్ హక్కులు పొందిన సందర్భంగా సౌత్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే గత పది సంవత్సరాల నుండి జనవరి 27వ తేదీ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకోవడం జరుగుతుంది ఎలక్ట్రీషియన్లు వైరింగ్, ఇన్స్టాలేషన్, కరెంట్ లీకేజ్, షార్ట్ సర్క్యూట్ మరమ్మతులు వంటి ప్రమాదకరమైన పనులను సురక్షితంగా నిర్వహిస్తారు. ఎలక్ట్రీషియన్ల కృషిని ప్రోత్సహిస్తాయి. ఈ దినోత్సవం ఎలక్ట్రీషియన్ల నైపుణ్యాన్ని మరియు మన దైనందిన జీవితాన్ని వెలుగుమయం చేయడంలో వారి పాత్రను గుర్తుచేస్తుంది. ఎలక్ట్రీషియన్ అనగా వైర్లను, స్విచులను బిగించటం ద్వారా లైట్లు, అవుట్లెట్లను సక్రమంగా పనిచేసేలా చేసే ఒక వ్యక్తి. కొంతమంది ఎలక్ట్రిసీయన్లు నిర్మాణంలోపనిచేస్తారు.విద్యుత్ పరికరాలు ఇళ్లు, ఫ్యాక్టరీలు, వ్యాపారాలు భవంతుల్లో విద్యుత్ పరికరాలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, పవర్, లైటింగ్, కమ్యూనికేషన్ లు కంట్రోల్ సిస్టమ్ లను ఇన్ స్టాల్ చేయడం, రిపేర్ చేయడం మెయింటైన్ చేయడం కొరకు ఎలక్ట్రీషియన్ లు పనిచేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేమల బెనర్జీ. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి సి రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. రాజ్ మహారాజ్. ఏ. మహేందర్. వి పెద్ద పుల్లారావు. శేర్లింగంపల్లి అధ్యక్షులు ఉదయభాస్కర్.హరీష్ గౌడ్. రాబర్ట్. డానియల్. సాయిలు. కంపెనీ ప్రతినిధులు ఉపేందర్.కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## దండుమైలారం గ్రామం పలు వార్డు లో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు**

**- ప్రజల సమస్యల కోసంపని చేస్తా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా**

**- దండుమైలారం గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్**



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 28:**
ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో గత కొన్ని రోజుల నుండి 4వ వార్డు 5వ వార్డు 14వ వార్డు లో ఓల్టేజ్ విద్యుత్ వల్ల ఇండ్లల్లో టీవీలు ఫ్రిజ్జులు సీలింగ్ ఫ్యాన్లు బోర్ మోట ర్లు సక్రమంగా విద్యుత్ అందక పనిచేయక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ వెంటనే స్పందించి ఇబ్రహీంపట్నం ఎమ్మె ల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో ఇబ్రహీంపట్నం విద్యుత్ డిఈ అధికారితో మాట్లాడి వెంటనే దండుమైలారం గ్రామంలో హైఓల్టేజ్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇ బ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే స్పందించిన విద్యుత్ డిఈ నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించాడు ట్రాన్స్ పార్మర్ ను గ్రామసర్పంచ్ ఈదులకంటి నరే ష్ గౌడ్ ప్రారంభించి ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా సమస్య పరిష్కరించారు సందర్భంగా సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాను ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజాసేవ చేస్తాను అని అన్నారు వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు సహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో మహిళల ఓటర్లు కీలకం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 28**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ బీసీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో పోటి రసావతరంగా కొనసాగనుంది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులు ఉండగా తాజా మాజీలు సైతం మరోసారి పోటీలో నిలుస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 99 వేల 313 మంది ఓటర్లు ఉండగా మహిళలు 50,907, పురుషులు 48,389 ఇతరులు 17 ఓటర్లు గా నమోదయి ఉన్నారు. అత్యధికంగా 25 వార్డులో 2538 ఓటర్లు, అత్యల్పంగా రెండో వార్డులో 1600 ఓటర్లు ఉన్నారు.

## ఎన్నికల సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ కు పూల మొక్క అందించి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 28
మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డి.ప్రశాంత్ కుమార్, జాయింట్ డైరెక్టర్ , ఇండస్ట్రీ బుధవారం కలెక్టరేట్ కు చేరుకున్న సందర్భంగా అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహణ కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 28:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో 2వసాధారణ మున్సిపల్ ఎన్నిక ల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రి యను పూర్తి చేశారు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఎన్నికల సంఘం నిబంధన ల నుఅనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు రంగారెడ్డి జిల్లా లోని ఆరు మున్సిపా లిటీల పరిధి లోగల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ) సహాయ ప్రిసైడింగ్ అ ధికారులు (ఏ.పీ.ఓ)లను ఇతర పో లింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు పోలింగ్ సిబ్బందికి ఎంపిక చే సిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రై నర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో అందజేయాలనిఅధికారులను ఆదేశించారు ర్యాండమైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జెడ్పీసీఈఓ కృష్ణరెడ్డిమ్యాన్ పవర్ మ్యానేజ్మెం ట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి పిడి హౌసింగ్ చాంప్లా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు 'జీ హుజూర్'.. అక్రమార్కులకు అండదండలు

**- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ తీరుపై కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి ధ్వజం...**

**కూకట్ పల్లి, జనవరి 28 వెలుతురు:**
రాష్ట్రంలో రాజకీయ అధికార మార్పు జరిగినప్పటికీ, కూకట్‌పల్లి జోన్ పరిధిలో అధికారుల వ్యవహార శైలిలో మాత్రం మార్పు కనిపించడంలేదని కాంగ్రెస్ పార్టీ నేత మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, స్థానిక అధికారులు ఇంకా పూర్వ పాలకపక్ష ప్రజాప్రతినిధుల ప్రభావంలోనే పనిచేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కోర్టు ఆదేశాల అమలుపై ప్రశ్నలు

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అనుమతులకు మించి అదనంగా మూడు అంతస్తులు నిర్మించారని ఆరోపిస్తూ, ఆ భవనంపై హైకోర్టు కూల్చివేతకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు జరగలేదని యుగంధర్‌రెడ్డి అన్నారు. కోర్టు ఆదేశాల అమలులో ఆలస్యం ఎందుకు జరుగుతోందని, దీనిపై జోనల్ కమిషనర్ స్పష్టత ఇవ్వాలన్నారు. కోర్టు తీర్పులను పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే అవమానకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

### 'రేపు మాపు' అంటూ కాలయాపన

అక్రమ నిర్మాణం కూల్చివేతపై ప్రతిసారి హామీలు ఇస్తూ, కార్యాచరణ మాత్రం లేకపోవడంపై యుగంధర్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బందోబస్తు కోసం పోలీసులు సిబ్బందిని ఇవ్వలేదనే కారణాలు చూపిస్తూ ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది కేవలం కార్పొరేటర్‌కు రక్షణ కల్పించేందుకే చేస్తున్న చర్యలుగా కనిపిస్తున్నాయని విమర్శించారు.

### అధికారుల వైఖరిపై కాంగ్రెస్ ఆగ్రహం

జోనల్ కమిషనర్ తీరుతో ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటోందని, ప్రభుత్వాధికారిగా కాకుండా రాజకీయ పక్షపాతం చూపుతున్నట్లు అనిపిస్తోందని యుగంధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడికి లోనై అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు.

### తక్షణ చర్యల డిమాండ్

ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని, కోర్టు ఆదేశాల ప్రకారం బాలానగర్‌లోని అక్రమ నిర్మాణాన్ని



వెంటనే కూల్చివేయాలని యుగంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుందని హెచ్చరించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నేపథ్యంలో.... బండి సంజయ్ సాంగ్ విడుదల

**- దుమ్మురేపుతున్న 'బలిరా బలిబలిరే' సాంగ్**

**- కరీంనగర్ లో అట్టహాసంగా ఏడు చోట్ల పాటను విడుదల చేసిన బీజేపీ శ్రేణులు**

కరీంనగర్ వెలుతురు జనవరి 28:
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ రచయిత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై రాసిన పాట హల్ చల్ చేస్తోంది. ప్రముఖ రచయిత బుల్లెట్ బండి లక్ష్మణ్ రాసిన పాట ప్రముఖ సింగర్ నల్లగొండ గద్దర్ నోట వెలువడింది. ఈరోజు సాయంత్రం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఒకే సారి ఏడు చోట్ల బీజేపీ శ్రేణులు ఈ పాటలను ఆవిష్కరించారు. భారీ ఎత్తున బీజేపీ కార్యకర్తలు, బండి



సంజయ్ అభిమానులు 1. గీతా భవన్ చౌరస్తా, 2. ఎస్ఆర్ఆర్ కాలేజ్, 3. రామ్ నగర్ స్టేజ్, 4. కమాన్ చౌరస్తా, 5. టవర్ సర్కిల్, 6. గాంధీ రోడ్డు, 7. కోర్టు చౌరస్తాల వద్ద ఈ పాటను విడుదల చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ పాటకు భారీ ఎత్తున స్పందన లభిస్తోంది. యువతను, కాషాయ శ్రేణులు, హిందుత్వ వాదులను ఉర్రూతలూగిస్తుండటం గమనార్హం.



# వెలుతురు క్యాలండర్ ఆవిష్కరించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 28:**
నార్కట్ పల్లి పట్టణంలో బుధవారం రోజు వెలుతురు తెలుగు దినపత్రిక 2026 క్యాలండర్ ఆవిష్కరించిన మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్న వెలుతురు పత్రిక ప్రజల మన్నలను పొందిన. నిజం నిర్భయంగా రాసే పత్రిక అని కొనియాడారు .వెలుతురు ఒక కొత్త వరవడితో ప్రజల ముందుకొచ్చి అనతి కాలం లోనే అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకొని ఎప్పటికప్పుడు వాస్తవాలు ప్రజల ముందుంచి కొత్త ట్రెండ్ నీ సృష్టించిందని. పత్రిక భవిష్యత్తులో మరిన్ని మంచి కథనాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వెలుతురు రిపోర్టర్ లింగాల ముత్తయ్య కి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ వార్డు సభ్యులకు పర్రేపాటి సైదులు మంద గిరి ప్రసాద్ మెడబోయిన శ్రీనివాస్ బాకరం జనార్దన్ బషీర్ లింగాల దేవేందర్ మాదాసు నరేష్ రేణిగుంట నవీన్ చాపలా నరేష్ బాజా హేమంత్ మంద మహేష్ రాజు మంద రవి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీపీ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 28:**
అక్కనేపల్లి గ్రామానికి చెందిన నార్కెట్పల్లి మండల మాజీ ఎంపిపి ముద్దం అండాలు గారు అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రదానం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 28:**
నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు నేడు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జింకల ఆనంద్యశోద కుమారుడు జింకల కార్తిక్ ప్రథమ బహుమతిని నార్కెట్పల్లి బీసీ కాలనీ టీంకు అందజేశారు. అలాగే రెండో బహుమతిని పుల్లెంల మహేష్ ఎల్లారెడ్డిగూడం టీంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పుల్లెంల వెంకట్,పార్టీ యువజన పట్టణ అధ్యక్షులు నడింపల్లి మహేష్ యాదవ్,మరియు బొబ్బలి మహేష్ తదితరులు పాల్గొనారు.

# సీతారాంపురంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ శంకుస్థాపన






**గుండాల, జనవరి 28 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు అత్యంత కీలకమని తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా రైతులకు, గ్రామ ప్రజలకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 33/11 కేవీ సామర్థ్యంతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా వెల్మజాల నుంచి సీతారాంపురం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు కూడా అతి త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ సర్పంచ్ కాళీ పద్మా వెంకన్న,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,గుండాల మండలం మాజీ అధ్యక్షులు ధ్యాప కృష్ణారెడ్డి,కోల్కొండ యాదగిరి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి పాల్గొన్నారు. విద్యుత్తు శాఖ అధికారులు డీఈ వెంకటేశ్వర్లు,ఏడీ బాలు నాయక్,గుండాల మండలం ఏఈ అంబాల నరసింహ,కన్స్ట్రక్షన్ టెక్నికల్ డీఈ సుధీర్ కుమార్,కన్స్ట్రక్షన్ ఏడీ రవీందర్,కన్స్ట్రక్షన్ ఏఈ అనిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్మజాల గ్రామంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**





**గుండాల, జనవరి 28 (వెలుతురు):**
గుండాల మండలంలోని వెల్మజాల గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. గుడి నిర్మాణకర్త సరబోజు చొక్కయచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించేందుకు గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరబోజు చొక్కయచారి మాట్లాడుతూ, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవిత శ్రీను, సరబోజు సునీత రామకృష్ణ, దేవాలయ చైర్మన్ దాస కృష్ణమూర్తి, సంగి వరలక్ష్మి బక్కయ్య, వెల్మజాల శేషగిరిరావు, పల్లెర్ల శీను, పల్లెర్ల బాలరాజు, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ పాల్గొన్నారు. పురోహితులు సురేష్, సుధీర్ కుమార్ చార్యులు, వంశీకృష్ణమాచార్యులు, విశాలాచార్యులు వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తుల పాల్గొనడంతో కళ్యాణ మహోత్సవం భక్తిమయ వాతావరణంలో కనిపించింది.

# గాదె కాశమ్మ పెద్ద కర్మలో పాల్గొన్న మంద గిరిప్రసాద్



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 28:**
నార్కట్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఆర్ నాయకులు వడ్డేపల్లి నాగరాజు అత్తమ్మ గారు గాదె కాశమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారూ వారి పెద్దకర్మ కు హాజరై వారికి నివాళులు అర్పించిన వార్డు సభ్యులు మంద ఉమా గిరిప్రసాద్ వారితో పాటు మాజీ ఉప సర్పంచ్ సిరిపంగి స్వామి మంద సుధాకర్ లింగాల యాదయ్య లింగాల శేఖర్ బోడ ప్రవీణ్ మంద యెట్టేష్ లింగాల శేఖర్ మంద చంటి మంద గోపాల్ లింగాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎఫ్ పి ఓ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం.

**- ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 28:**
ఇంద్రపాలనగరం గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వారి ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఎఫ్ పి ఓ సభ్యత్వ స్వీకరణ మరియు అవగాహనా సధస్సులో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొని గ్రామం లో మొట్ట మొదటి సభ్యత్వం స్వీకరించారు సభ్యత్వాల గురించి రైతులకు ఉన్న సందేహాలు తొలగించాలని చెప్పారు. గ్రామం లో నిరూపయోగంగా ఉన్న ప్రాథమిక సహకార సంఘము భవనాని ఎరువుల కోసం ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, సి ఈ వో జంగారెడ్డి , సిబ్బంది, రైతులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందచేసిన ఏరుకొండ రవితేజ

**మునుగోడు జనవరి 28 వెలుతురు:**
మునుగోడు మండలం లో చీకటి మామిడి గ్రామం లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ 1&2 సెంటర్లలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మునుగోడు నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఏరుకొండ రవితేజ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, మరియు ఉపాధ్యాయురాలు,అంగన్వాడి టీచర్లు విజయ &శోభ రామసాయం లలితమ్మ, మేకల సునీత,గ్రామస్తులు పూర్వ విద్యార్థులు ,తల్లిదండ్రుల నుండి ప్రశంసలు పొందారు.



# మృతుని కుటుంబాని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శ

**- తాటి చెట్టు ప్రమాదంలో మృతి అత్యంత బాధాకరం కుటుంబానికి ఆర్థిక సాయం,సంపూర్ణ సహకారం హామీ**





**గుండాల, జనవరి 28 (వెలుతురు):**
గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యమగాని బక్కయ్య గౌడ్ మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి యమగాని బక్కయ్య గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వపరంగా అందే అన్ని సంక్షేమ పథకాలు మృతుని కుటుంబానికి అందేలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అండెం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు ధ్యాప కృష్ణారెడ్డి, ఏలూరి రామ్ రెడ్డి, కోల్కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

**- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 28:**
తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులందరూ ఫిబ్రవరి 12న ఒక్కరోజు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని మండల కేంద్రంలో ఎంపీడీవో ఆవుల రాములు కి మరియు ఎంపీవో రావూఫ్ అలీ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. మరియు కనీస వేతనం నెలకు 26000గా నిర్ణయించాలని 51 జిఓ రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ నమోదు కాని కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య నాయకులు బొడ్డు సాలయ్య, గాదె చంద్రయ్య, కాడే యాదమ్మ, మొలకలపల్లి జయమ్మ, నకరికంటి ప్రమీల, గాదె భారతమ్మ, నకరికంటి కిష్టయ్య, గొర్ల నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 28**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యం లో బుధవారం బాన్సువాడ పట్టణంలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలుదేరి రహదారి భద్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు శ్రీ ఉదయ్ కుమార్, మధు మాట్లాడుతూ రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరించారు. రవాణా అధికారి కె. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం తో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పిలుపునిచ్చారు.ఇదే సందర్భంలో న్యూటన్ స్కూల్‌లో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిన్న వయసులోనే విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన ప్రదర్శించడంపై అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన

**- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్, సర్పంచ్ పల్లివాడ**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 28:**

మండలం పల్లివాడ మాజీ సర్పంచ్ కంకణాల. నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కంకణాల రంజిత్ రెడ్డి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1,50,000తో స్టేజి నిర్మాణం కోసం ముందుకు రావడం మంచి విషయమని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ హర్షం వ్యక్తం చేసినారు. బుధవారం రోజున స్టేజి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ శంకుస్థాపన చేసినారు . అనంతరం సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ కంకణాల రంజిత్ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక చక్కని వేదిక నిర్మాణానికి ముందుకు రావడం చాలా అభినందనీయ విషయమని గ్రామ అభివృద్ధి తో పాటు విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుధారాణి ఉపాధ్యాయులు రఘురామారెడ్డి, మేడి. మధు, కాన్సిరాం, వెంకట్రాంరెడ్డి, జయశ్రీ, లలిత నాయకులు ఒకటో వార్డ్ మెంబర్ దండిగా పాండు, మాజీ ఉపసర్పంచ్ బెల్లి నరసింహ, దండిగా నాగరాజు, విజయ్, ఆరోరి లక్ష్మయ్య, దండిగా లక్ష్మయ్య, దండిగా ఉపేందర్, బెల్లి ఆది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ స్వాముల శోభాయాత్ర




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 28 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో గురు స్వాములు, శివ స్వాముల బుధవారం శోభాయాత్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఖేడ్ పట్టణంలోని మంగళ పేట్ భవాని ఆలయం నుండి రాజీవ్ గాంధీ చౌక్, బసవేశ్వర చౌక్, శివాజీ చౌక్ మీదుగా చారిత్రాత్మకమైన కాశీనాథ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా గురుస్వాములు,శివ స్వాములు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించినట్టుగానే శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. హిందూ హైందవ సనాతన ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుండాలన్నారు. అనంతరం కాశీనాథ్ ఆలయంలో కాశీ విశ్వేశ్వరునికి జలాభిషేకం నిర్వహించి స్వామీజీల ప్రవచనాలు విన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ గురురాజు శర్మ,వెంకటేష్ పంతులు నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల గురు స్వాములు,శివ స్వాములు,కన్నె స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**తొలి రోజే నాలుగు నామినేషన్లు దాఖలు...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 28:**



2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026
PROFORMA - I
Report on filing of Nominations for Ward Members
(i.e., from 28.01.2026 to 30.01.2026)

Name of the District: Sangareddy
No. of ULBs: 01
Total No. of Wards: 37
Date: 28.01.2026

| Sl. No. | Name of the ULB | No of Wards | No. of Candidates | No. of Nominations Filed | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | Total Nominations filed (As on date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 1 | Zaheerabad | 37 | 4 | 4 | 0 | 0 | 1 | 0 | 0 | 0 | 3 | 0 | 0 | 0 | 0 | 4 |

BJP - 1 - (22 ward)
BRS - 3 - (12, 16, 37) ward
Total 4

ADEA & Commissioner
Zaheerabad Municipality

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. మొత్తం 37 వార్డులకు గాను తొలి రోజే నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వార్డుల వారీగా పరిశీలిస్తే 12, 16, 37వ వార్డుల నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించగా, 22వ వార్డు నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సందడి నెలకొంది. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రానున్న రోజుల్లో నామినేషన్ల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**- సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 28**

కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ నామినేషన్ ప్రక్రియ మొదలైంది నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులు 1,250, ఇతరులు 2,500 ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో రోడ్డు భద్రత పై అవగాహన ప్రోగ్రాం...



**ఇచ్చోడ వెలుతురు జనవరి 28:**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా బుధవారం రోజున ఆదిలాబాద్ జిల్లా , ఇచ్చోడ మండలం కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ప్రముఖ అతిథులుగాజి. ప్రదీప్ కుమార్ గౌడ్ ఎం వి ఐ ,ఎం. స్వేత ఏఎంవిఐ ,శంకర్ ప్రిన్సిపాల్ ,కాలేజీ లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళు _న్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయి. ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది . రాహవీర్ పథకంలిలి గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ (ఒక గంటలోపు) లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## బోత్ లోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు
# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**బోత్ వెలుతురు జనవరి 28:**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా బుధవారం న ఆదిలాబాద్ జిల్లా , బోత్ మండలం కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా జి. ప్రదీప్ కుమార్ గౌడ్ ఎంవిఐ, ఎం. స్వేత ఏ ఎం వి ఐ, వనజ, జయరాజ్ సీనియర్ లెక్చరర్స్,రమణ గౌడ్ సీనియర్ ఫాకల్టీ ఇన్ జీకె అండ్ కరెంట్ అఫైర్స్ .కాలేజీ లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకూడదని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళు _న్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం



చేసివిగా ఉంటాయి. ప్రాథమిక చికిత్స గురించి తెలియజేయడం జరిగింది . రాహవీర్ పథకంలిలి గురించి వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్ (ఒక గంటలోపు)లిలి లో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రమాద బాధితులను సమీప ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, పోలీసులకు సమాచారం అందించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25,000/- వరకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రం అందజేయబడుతుందని, ఈ విషయంలో పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కుర్చీ కావాలంటే.. మొదట బకాయిలు కట్టండి!

**జహీరాబాద్ వెలుతురు జనవరి 28:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను, నల్లా పన్ను బకాయిల వసూలు జోరుగా కొనసాగుతోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులతో పాటు, వారిని ప్రతిపాదించే వ్యక్తులు కూడా తప్పనిసరిగా అన్ని బకాయిలు చెల్లించి 'నో డ్యూస్' సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండటంతో అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో అభ్యర్థులు, ప్రతిపాదకులు పెద్ద సంఖ్యలో బారులు తీరి బకాయిలు క్లియర్ చేస్తున్నారు. దీంతో ఇప్పటివరకు వసూలు కాని పన్నులు ఒక్కసారిగా మున్సిపల్ ఖజానాకు చేరుతున్నాయి. ఆస్తి పన్ను, నల్లా పన్నుల రూపంలో రోజువారీగా లక్షల రూపాయల ఆదాయం వస్తుండటంతో మున్సిపల్ ఖజానా కళకళలాడుతోంది. ఎన్నికల కారణంగా అయినప్పటికీ బకాయిలు వసూలవుతుండటంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



## మొదటి రోజు 14 నామినేషన్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు )జనవరి 28**

కామారెడ్డి మున్సిపాలిటీ లో మొదటిరోజు బుధవారం నాడు 14 నామినేషన్ దాఖలయ్యాయి, కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు, బిజెపి పార్టీ నుండి రెండు, టిఆర్ఎస్ పార్టీ నుండి 5, ఇండిపెండెంట్ ఒకటి మొత్తం 14 నామినేషన్ వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 15,22,23,24,39,41, బిజెపి పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 9,16, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 5,10,25,33,34, ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ వేసిన వార్డు 9, వార్డులలో బుధవారం 14 దరఖాస్తులు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**- నిజామాబాద్ అర్బన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జనసేనలో చేరిక**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 28**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది వివిధ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జనసేన పార్టీ ఇంచార్జ్ గుండా సంతోష్ నేత ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జనసేన కలిసి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని గుండా సంతోష్ నేత తెలిపారు ఈ చేరికల కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ తోపాటు నాయకులు పాల్గొన్నారు

## అమీన్పూర్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

**- జోగిని శ్యామల ఆధ్వర్యంలో బోనం ఊరేగింపు నిర్వహించిన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**



**అమీన్పూర్ వెలుతురు జనవరి 28:**

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సమ్మక్క సారక్క జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోగిని శ్యామల నేతృత్వంలో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ప్రతిసారి బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ ఆధ్వర్యంలో జాతర కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## బంధం కొమ్ములో ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహారావు గౌడ్



**అమీన్పూర్ వెలుతురు జనవరి 28:**

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని బంధం కొమ్ములో ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతరలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసనస భ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు.

## ప్రేమ పెళ్లికి ఒప్పుకోరని తల్లిదండ్రులకు విషమిచ్చిన కూతురు

**వికారాబాద్ వెలుతురు జనవరి 28:**

బంట్వారం యాచారంలో దారుణం జరిగింది. కన్న తల్లిదండ్రులను కూతురు సురేఖ విషమిచ్చి చంపింది. సంగారెడ్డిలో నర్సుగా పనిచేస్తున్న ఆమె, ఒక యువకుడిని ప్రేమించింది. మరో వ్యక్తితో పెళ్లిచూపులు తప్పించుకోవాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు దశరథ్, లక్ష్మిలకు కేటామైన్ ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు తీసింది. అనంతరం వారే స్పృహ తప్పారని నమ్మించే ప్రయత్నం చేయగా.. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. నిందితురాలు సురేఖను పోలీసులు అరెస్ట్ చేశారు.

## అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 28:** నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ మరియు రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం 2వ సార్వత్రిక మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ (తేదీ: 28-01-2026 నుండి 30-01-2026 వరకు) ప్రారంభమైన నేపథ్యంలో, జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ×ూూ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మరియు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీనివాస్ లతో కలిసి ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు అందుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్‌లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. దాఖలు చేసిన నామినేషన్లకు సంబంధించిన నివేదికలను సకాలంలో జిల్లా కేంద్రానికి పంపాలని ఆయన అన్నారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామినేషన్ పత్రాలను దాఖలు చేయడంలో అభ్యర్థులకు విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది అవసరమైన సహాయం అందించాలని ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలు అడ్డుపడకూడదని కలెక్టర్ అన్నారు. నామినేషన్లు స్వీకరించేటప్పుడు అభ్యర్థులు ఏ పత్రాలను జత చేయాలో స్పష్టంగా పేర్కొనాలని, ఏవైనా సందేహాలు ఉంటే, ఉన్నతాధికారులను సంప్రదించి, స్వయంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేసేలా చూసుకోవడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు ఆయన సూచించారు. జనరల్ అబ్జర్వర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## రెండవ సార్వత్రిక మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 28:** రెండవ సార్వత్రిక మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం, జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌లతో కలిసి, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ భవనంలోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, చిన్న పొరపాటు కూడా జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికలకు సంబంధించిన పనులను పూర్తి చేయాలి. అన్ని సెషన్లకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలి. పోలింగ్ రోజున మోడల్ ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి. ఎన్నికల సిబ్బందిని గుర్తించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలి. విధులకు కేటాయించిన నోడల్ అధికారులు తమ విధుల నిర్వహణలో నిష్పాక్షికంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి నుండి నిరంతరం పర్యవేక్షించాలని మరియు కఠినంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా మరియు తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. నోడల్ అధికారులందరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, పీడీ మెప్మా వెంకట నారాయణ, సీపీఓ సౌమ్య, బీసీ సంక్షేమ అధికారి కేశురాం, సాంఘిక సంక్షేమ అధికారి రామారావు, మైనారిటీ సంక్షేమ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, పీడీ హౌసింగ్ చంప్లా నాయక్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, మత్స్య శాఖ అధికారి పూర్ణిమ, సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఆడిట్ అధికారి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 9849906949 సంప్రదించడండి



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 28:** బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకలాన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సెల్, ఫిర్యాదు మరియు గ్రీవెన్స్ సెల్, వీజశీజ సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వరకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల మున్సిపల్ నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకాలన్ నందు కంట్రోల్ రూమ్ నెంబర్ 9849906949 ను ఏర్పాటు చేయడం, ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కోసం సంప్రదించడం, ఈ కంట్రోల్ రూమ్‌లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు-2026 ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఎన్నికలు సంప్రదించాలని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పర్యవేక్షణలో పరీక్ష సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 28:**
పరీక్ష సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహణ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ర్యాండమైజేషన్ ప్రక్రియ జరిగింది. రంగారెడ్డి నిర్వహిస్తున్న ఆరు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ), ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో అందజేయాలని అధికారులను నియమించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణరెడ్డి, మ్యాన్ పవర్ మ్యానేజ్‌మెంట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి, పిడి హౌసింగ్ చాంప్లా నాయక్, సంబంధిత అధికారులు, కొనసాగుతున్నారు.

# జహీరాబాద్ మున్సిపాలిటీలో నామినేషన్‌ల సందడి

**- 9విస్తృత ఏర్పాట్లు, పోలీసుల భారీ బందోబస్తు...**







**జహీరాబాద్ వెలుతురు జనవరి 28:** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడంతో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో నామినేషన్‌ల ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైంది. ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 37 వార్డులు ఉండగా, నామినేషన్‌ల స్వీకరణ కోసం ప్రతి మూడు వార్డులకు ఒకటి చొప్పున మొత్తం 13 కౌంటర్లను మున్సిపల్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు 13 కౌంటర్లకు 16 మంది రిటర్నింగ్ అధికారులను నియమించగా, వారికి సహాయకులుగా మరో 16 మంది సహాయ రిటర్నింగ్ అధికారులు, అదనంగా 16 మంది సిబ్బందిని కేటాయించారు. మొత్తం ఎన్నికల నిర్వహణను జహీరాబాద్ ఆర్డీవో, మున్సిపల్ రిటర్నింగ్ అధికారి దేవుజా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జైత్ రాం, జహీరాబాద్ తహసీల్దార్ పి. దశరథ్ పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు మున్సిపాలిటీకి బకాయిగా ఉన్న ఆస్తి పన్ను, నీటి పన్నులను చెల్లించి నో డ్యూస్ సర్టిఫికెట్‌లు పొందేందుకు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ఇందుకోసం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా టెంట్లు ఏర్పాటు చేసి హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా పాత బకాయిలు పెద్ద మొత్తంలో వసూలవుతుండటం విశేషంగా మారింది. పనిలో పనిగా నామినేషన్ వేయబోయే అభ్యర్థులతో పాటు ప్రతిపాదకుల బకాయిలను కూడా అధికారులు వసూలు చేస్తున్నారు. ఇక ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జహీరాబాద్ డిఎస్పీ సైదా ఆధ్వర్యంలో టౌన్ సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్‌తో పాటు 25 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు తప్ప ఇతరులు మున్సిపాలిటీ పరిసరాల్లోకి రాకుండా ఎన్నికల నిబంధనల మేరకు మున్సిపల్ కార్యాలయం చుట్టూ 100 మీటర్ల పరిధిలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను పోలీసులు కట్టుదిట్టంగా నియంత్రిస్తున్నారు. మొత్తానికి జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల వాతావరణం నెలకొనగా, నామినేషన్‌లతో పట్టణం రాజకీయ హీట్‌ను సంతరించుకుంది.

# జైళ్లలో సంస్కరణలు, బలోపేతంపై కేంద్రం ఫోకస్

మిత్రాతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన జైళ్ల ఉన్నతాధికారులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. విశాఖపట్నంలో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (BPRÊD), ఆంధ్రప్రదేశ్ కారాగారాలు & సవరణ సేవల విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న "జైలు అధికారుల 9వ జాతీయ సమ్మేళం' (9th National Conference on Correctional Administrators) దేశవ్యాప్తంగా జైలు సంస్కరణలను మరింత బలోపేతం చేసే కీలక వేదికగా నిలుస్తుందనే నమ్మకం ఉంది. ఈ సదస్సు ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన Correctional Administrators పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశం లభించడమే కాకుండా, ఉత్తమ ఆచరణల (Best Practices), వినూత్న కార్యక్రమాల, విధానపరమైన అవసరాలుపై లోతైన చర్చ జరగడం ద్వారా జైలు పరిపాలన నాణ్యతను మెరుగుపర్చేందుకు అవసరమైన కార్యాచరణకు మార్గం సుగమం చేస్తోంది. కస్టడీలో ఉంటూ దుర్భల జీవితాన్ని అనుభవిస్తున్న పేద ఖైదీల సంరక్షణ, మోడల్ జైలు ప్రమాణాల అమలు, ఖైదీల విడుదల అనంతర పునరావాసం వంటి అంశాలపై దృష్టి సారించాలి. పేద ఖైదీలకు మద్దతు పథకం, జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు అమలులో వ్యూహాలు, మోడల్ ప్రిజన్ మాన్యువల్2016, మోడల్ ప్రిజన్స్ & కరెక్షనల్ సర్వీసెస్ చట్టం2023 అమలులో సవాళ్లపైనే ఈ సదస్సులో చర్చించాల్సిన అవసరం ఉంది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 479 అమలు, జైళ్లలో సాంకేతికత వినియోగం, ఆధార్ ధృవీకరణ, వీడియో కాన్ఫరెన్సింగ్, టెలీమెడిసిన్, జైలు శిక్షణా సంస్థల ప్రామాణీకరణ & గుర్తింపు వంటి అంశాలపై ఫోకస్ చేయాల్సిన అవసరం ఉంది. జైళ్లలో సంస్కరణలకు విధాన మార్గదర్శకాలు, చట్టపరమైన నిర్మాణం, లక్ష్యిత పథకాల ద్వారా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిరంతరం మార్గదర్శనం చేస్తోంది. పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఏటా రూ.20 కోట్లు కేటాయిస్తున్నాం. ఇప్పటివరకు 16 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 237 మంది ఖైదీలకు ఈ పథకం ద్వారా ఉపశమనం లభించింది. జైళ్ల ఆధునీకరణ ప్రాజెక్టు కింద మొత్తం రూ.950 కోట్లు కేటాయించాం. హై-సెక్యూరిటీ జైళ్లు మరియు భద్రతా మౌలిక సదుపాయాల బలోపేతమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. 202526 ఆర్థిక సంవత్సరానికి రూ.101.45 కోట్లు కేటాయించడం జరిగింది. ధ్రూ=&ణ పరిశోధనాధారిత ప్రమాణాలు, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల ద్వారా మానవీయ, సురక్షిత, సంస్కరణాత్మక జైలు వ్యవస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది. జాతీయ జైలు శిక్షణ విధానం2025 ద్వారా మానవ హక్కులు, వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది. 1997 నుంచి ఇప్పటివరకు 701 శిక్షణా కోర్సులు నిర్వహించి 15,875 మంది జైలు అధికారులకు శిక్షణ అందించారు. జైలు పరిపాలన రాష్ట్ర అంశమైనప్పటికీ, కేంద్రంరాష్ట్రాల సమన్వయంతో సురక్షితమైన, మానవీయమైన మరియు పునరావాస దృష్టితో కూడిన జైలు వ్యవస్థను నిర్మించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం కావాలి. ఈ సదస్సులో జరిగే చర్చలు, తీర్మానాలు భవిష్యత్తు పాలసీలు, చట్టాలు, పరిపాలనా సంస్కరణలకు దిశానిర్దేశం చేయాలని ఆశిస్తున్నా.

# చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు



- **రూ.251 కోట్లతో మహాజాతర అభివృద్ధి పనులు.**
- **రద్దీని తట్టుకునే క్యూ లైన్లు, శాశ్వత గద్దెలు, ఆధునిక వసతులు**
- **ప్లాస్టిక్ రహితంగా గద్దెల పరిసరాలు**

**హైదరాబాద్,జనవరి28 వెలుతురు:**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర-2026ను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తుల సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు 'తెలంగాణ కుంభమేళా'గా విశేష ఖ్యాతి ఉంది. లక్షలాది కాదు? కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ఈసారి పునర్నిర్మాణ పనుల వల్ల మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ప్రతి జాతర సందర్భంగా తాత్కాలిక వసతులతో సరిపెట్టిన పరిస్థితికి భిన్నంగా, ఈసారి వందల ఏళ్లపాటు నిలిచేలా పూర్తి రాతి కట్టడాలతో గ్దదెల చుట్టు పునర్నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే ప్రభుత్వం ఈ పనులకు శ్రీకారం చుట్టింది.గ్దదెల విస్తరణకు మాత్రమే రూ.101 కోట్లు. సుమారు 4,000 టన్నుల గ్రానైట్‌తో గ్దదెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా నిర్మించారు. 46 స్తంభాలతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గ్దదె, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, జీవనశైలి, కోయ వంశ చరిత్రను శిల్పాల రూపంలో చెక్కించారు. 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా రూపొందించిన ఈ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నతో పాటు ప్రకృతిలో మమేకమై జీవించే ఆదివాసుల జీవన వైవిధ్యాన్ని ప్రతిభింబించే పులి, జింక, ఏనుగు, నెమలి వంటి వన్యప్రాణుల ప్రతిరూపాలు చెక్కించారు. సుమారు 750 కోయ ఇంటి పేర్లు, 7,000కు పైగా శిల్పాలు గిరిజన చరిత్రను భావితరాలకు తెలియజేసేలా రూపొందించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల నుంచి నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ, శాస్త్రీయ క్యూ లైన్లు, వాచ్ టవర్లు, సత్రాలు ఏర్పాటు చేశారు. ÷ూర్కింగ్ సమస్య తలెత్తకుండా 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. తల్లుల ధర్శనానికి సకల ఏర్పాట్లు ? జనంరణ్యమైన ములుగు అటవీ ప్రాంతం మేడారం ఊ చేరే అన్ని రహదారులు వాహనాల రాకపోకలు, భక్తుల గుడారలతో ములుగు అటవీ ప్రాంతం. ముఖ్యం గా తాడ్వాయి మదలం గత నెల రోజుల నుండి రద్దీగా గా మారింది. జాతర ముఖ్య గట్టలు ప్రారంబమైనందున మేడారం జనారణ్యమైంది. గత జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు హాజరవ్వగా, ఈసారి మూడు కోట్ల మంది వస్తారని అంచనా. గత నెల రోజుల నుండి దాదాపు 1 కోటి పైన భక్తులు సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ÷రిత్తం 21 శాఖల సమన్వయంతో 42,027 మంది అధికారులు, సిబ్బందిని విధులు నిర్వహిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించారు. అన్నీ సెక్టార్ లకు వాకీ టాకీ లను ఏర్పాటు చేసి సెక్టార్ వారీగా ఏ ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తున్నారు. వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తునారు. స్పెషలైస్ట్ డాక్టర్స్ మందులు అన్నీ అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక, ÷ూఆఖీఈ బృందాలు, జంపన్నవాగులో ఈతగాళ్లను మోహరించారు. జంపన్న వాగులో భక్తులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు. డిజిటల్ యుగంలో మేడారం సమాచారాన్ని అంధిచేందుకు డిజిటల్ వేదికను జిల్లా యంత్రాంగం యెంచుకున్నది. భక్తుల సౌకర్యం కోసం మేడారం జాతర 2026 మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ చాట్‌బాట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. భక్తులకు మేడారం జాతర పూర్తి సమాచారం డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ అందిస్తున్నారు.పార్కింగ్, వైద్య శిబిరాలు, టాయిలెట్లు, ÷ూక్షా సేవలు, మిస్సింగ్ పర్సన్స్ వివరాలు ఒక్క క్లిక్‌తో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రకృతే దేవత అన్న ఆదివాసీ తత్వానికి అనుగుణంగా ఈసారి ప్లాస్టిక్ రహిత మేడారం నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భక్తుడి పై వుందని మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పర్యవేక్షణలో, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారథ్యంలో ఈసారి మేడారం మహాజాతరను ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- అభ్యర్థుల ఎంపికకు సమర్థత ఆధారంగా సర్వే**

**- పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో సాగుతున్నాం**

**- డిసిసి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్,జనవరి28( వెలుతురు):**



కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపికకు 66 సీట్లలో సర్వే జరుగుతుందని.. ఎవరికివారు అంచనా వేసుకోండని ఆశావహులకు సూచించారు. బుధవారం కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని... రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలనపై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 9 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఉద్యోగాల నియామకాలు , సన్న వడ్లు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నియోజకవర్గనికి 3, 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ బలోపేతం చేయాలని..టికెట్ ఎవరికి వచ్చినా..అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలవాలని అన్నారు. రాజకీయాల్లో విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ ఇంచార్జి గా ఉన్నారని..సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా మీకు మీరే వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకునేలా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు .

# చింతపూడి బంగారం చోరీ కేసు

**- నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి**

**ఏలూరు,జనవరి28( వెలుతురు):**

ఏలూరు జిల్లాలో సంచలనం సృష్టించిన చింతలపూడి బంగారం దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. చింతలపూడి కనకదుర్గ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌లో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితున్ని అరెస్టు చేసి.. అతడి నుంచి బంగారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. గతేడాది సెప్టెంబరు 9న కనకదుర్గ ఫైనాన్స్ హెడ్ ఆఫీసు నుంచి ఆడిట్ చేయడానికి చింతలపూడి పట్టణంలోని కనకదుర్గా శాఖకు ఆడిటర్ వడ్లమూడి ఉమామహేశ్ వచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి.. లాకర్లలోని మొత్తం బంగారాన్ని బయటపెట్టి, మధ్యాహ్నం వరకు ఆడిట్ నిర్వహించారు. సాయంత్రం సమయంలో బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ బయటకు వెళ్లగా.. అదే అదునుగా భావించి, అక్కడున్న క్యాషియర్‌ను సైతం కొబ్బరినీళ్ల వంకతో బయటకు పంపారు. ముందుగా తనతో తీసుకువచ్చిన బ్యాగులో మొత్తం 378 కవర్లలోని 4.490 కేజీల బంగారు ఆభరణాలను తీసుకుని పారిపోయాడు. కనకదుర్గా ఫైనాన్స్ శాఖ ప్రతినిధుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. ఐటీ, సైబర్ సెల్ సాయంతో కేసును ఛేధించారు.

# రథసప్తమికి 3.45 లక్షల మంది భక్తులు రాక

**- వాహనాల రద్దీ కోసం మల్టీలెవల్ పార్కింగ్ ఆలోచన**






**తిరుమల,జనవరి28( వెలుతురు):**

రథసప్తమి నేపథ్యంలో ఈ ఏడాది రికార్డుస్థాయిలో 3.45 లక్షల మంది భక్తులు మాడ వీధుల్లో వాహన సేవలను దర్శించుకున్నారని ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు. వాహనాల రద్దీ నేపథ్యంలో తిరుమలలో త్వరలోనే మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని, రాంభగీచా వద్ద భక్తుల తోపులాటలు నివారించేందుకు భవిష్యత్తులో పటిష్ఠ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తితిదే, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకుల సమష్టి కృషితో ఈ సంవత్సరం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించామన్నారు. 9.42 లక్షల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేశామన్నారు. లగేజీ కేంద్రాల ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా 3.56 లక్షల గ్యా÷–జడెట్లు, బ్యాగులు, డిపాజిట్ చేశామని, ఇది గత ఏడాదికంటే 73 శాతం అధికమన్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా 3,864 ట్రిప్పులతో 1,42,666 మంది భక్తులు తిరుమల, తిరుపతి మధ్య ప్రయాణించారన్నారు. సమావేశంలో తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

**- ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి**



**హైదరాబాద్,జనవరి28( వెలుతురు):**

హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యారు. ఆ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థుల కారు అత్యంత వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వీరంతా ఒకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా, లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు, ముఖ్యంగా యువత సరైన జాగ్రత్తలు పాటించాలని మేడిపల్లి పోలీసులు సూచించారు. నగర శివార్లలో రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగం పెంచి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని.. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని సూచించారు.

# బస్సులో నుంచి తల బయటకు పెట్టిన విద్యార్థి

**- టోల్ ప్లాజా పిల్లర్‌కు గుద్దుకుని మృతి**

**కోనసీమ, జనవరి28( వెలుతురు):**

జిల్లాలోని ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి మరణించాడు. మృతుడిని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిలంక గ్రామానికి చెందిన సోంపల్లి వెంకట రవీంద్ర(16)గా గుర్తించారు. రవీంద్ర అమలాపురంలోని నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఎక్కి కళాశాలకు వెళ్లేందుకు బయలుదేరాడు. బస్ ఎక్కిన కొద్దిసేపటికే టోల్ ప్లాజా వద్ద బస్‌లో నుంచి తల బయటకు పెట్టగా, టోల్‌గేట్ వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దుర్ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో బస్సులోని ప్రయాణికులు, స్థానికులు షాక్‌కు గురయ్యారు. విద్యార్థి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాలేజ్‌కు వెళ్లేందుకు బయలుదేరిన తమ కుమారుడు కాసేపటికే ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# కేబినెట్ లో కోల్డ్ వార్.. భట్టి వర్సెస్ కోమటిరెడ్డి





**హైదరాబాద్, జనవరి28( వెలుతురు):**

తెలంగాణలో సింగరేణి నైనీ బ్లాక్ టెండర్ల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసింది. ఈ వ్యవహారం కేవలం ఒక టెండర్ రద్దుకు పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అంతర్గత కుమ్ములాటలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. ఒక మీడియా సంస్థ బయటపెట్టిన ఈ డొల్లతనం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ తవ్వకాలకు సంబంధించి పిలిచిన టెండర్లలో సైట్ విజిట్ అనే నిబంధనను చేర్చడం వెనుక పెద్ద వ్యూహమే ఉందనేది తాజా ఆరోపణల సారాంశం. సాధారణంగా ఇలాంటి టెండర్లలో పారదర్శకత కోసం పోటీని ప్రోత్సహిస్తారు. కానీ, ఈ నిబంధన వల్ల ఒక ప్రముఖ మీడియా సంస్థ అధిపతికి చెందిన కంపెనీకి మాత్రమే లబ్ధి చేకూర్చేలా నిబంధనలు రూపొందించారనే వార్తలు గుప్పుమన్నాయి.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఇంధన శాఖ పరిధిలో జరిగిన ఈ ప్రక్రియపై విమర్శలు రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. టెండర్లు రద్దు చేస్తూ భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రభుత్వ పారదర్శకతపై మచ్చ పడింది. వాస్తవానికి సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీకి టెండర్ దక్కకుండా చేసేందుకే భట్టి విక్రమార్క ఈ నిబంధన తెరపైకి తెచ్చారనేది ఆరోపణ. అంటే రేవంత్ కేబినెట్ లోని ఇద్దరు మంత్రుల మధ్య ఆధిపత్యపోరుకు ఇది నిదర్శనం.ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరించిన తీరు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తన కేబినెట్ మంత్రుల మధ్య తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాల్సింది పోయి, రేవంత్ రెడ్డి దీనిని రెండు మీడియా సంస్థల వార్ గా అభివర్ణించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. రెండు మీడియా హౌజ్‌ల గొడవలోకి మమ్మల్ని లాగొద్దు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి తగవనే విమర్శలు వస్తున్నాయి.వాస్తవానికి, ఇది మీడియా సంస్థల మధ్య గొడవ కాదు. తన కేబినెట్ లోని నెంబర్ 2 స్థానంలో ఉన్న మంత్రి తీసుకున్న నిర్ణయం తప్పు అని తెలిసినప్పుడు ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకుని సరిదిద్దాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపైన ఉంటుంది. కేబినెట్ లో ఇద్దరి మధ్య వివాదం రేగినప్పుడు, ఇద్దరినీ కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలి. కానీ ఆ పని చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని స్పష్టమవుతోంది.నైనీ బ్లాక్ ఇష్యూలో ప్రభుత్వం ఇరకాటంలో పడడంతో, ప్రజల దృష్టిని మళ్లించడానికి పాత కేసులను తెరపైకి తెస్తున్నారనే ఊహాగానాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ ఇష్యూను మళ్ళీ చర్చల్లోకి తీసుకురావడం ద్వారా నైనీ బ్లాక్ వివాదాన్ని అణచివేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇది సమస్యను పరిష్కరించడం కాకుండా, కేవలం డ్యామేజ్ కంట్రోల్ కోసం చేస్తున్న రాజకీయ విన్యాసంగా కనిపిస్తోంది.నైనీ బ్లాక్ వ్యవహారం రేవంత్ రెడ్డి టీమ్‌లోని గందరగోళాన్ని బహిర్గతం చేసింది. కేబినెట్ లోని ఆధిపత్య పోరును సకాలంలో సర్దుబాటు చేయకపోవడం వల్లే ఇది ఇంతటి వివాదానికి దారితీసింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మీడియా చాటున దాక్కోకుండా, పాలనలో పారదర్శకతను, మంత్రుల మధ్య ఐక్యతను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే డొల్లతనం అనే ముద్ర ప్రభుత్వానికి శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది.

# మేడారంలో బస్ స్టాండ్

**వరంగల్, జనవరి28( వెలుతురు):**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో శాశ్వత బస్టాండ్ నిర్మిస్తామని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ప్రకటించారు. జాతర కోసం ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. భక్తుల రద్దీని తట్టుకునేందుకు 4 వేల ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు, ఇవి ప్రయాణికులను నేరుగా గద్దెల సమీపం వరకు తీసుకెళ్తాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం మేడారం బస్సులకు కూడా వర్తిస్తుంది. అదనంగా.. ములుగులో రూ.5 కోట్లతో బస్టాండ్, ఏటూరునాగారంలో రూ.7 కోట్లతో బస్ డిపో నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో పర్యటించిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ , పంచాయతీరాజ్ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల రవాణా సౌకర్యాల కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌ను వారు ప్రారంభించారు. మేడారం జాతర సమయంలో భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆర్టీసీ ప్రతి ఏటా తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేస్తోంది. అయితే.. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మేడారంలో శాశ్వత బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతర కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌లో భక్తుల సౌకర్యార్థం 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు.దీనివల్ల ప్రయాణికులు తోపులాట లేకుండా క్రమపద్ధతిలో బస్సుల కోసం వేచి ఉండవచ్చు. ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే జాతర కోసం ప్రాథమికంగా 4 వేల బస్సులను కేటాయించారు. భక్తుల రద్దీ పెరిగితే ఈ సంఖ్యను మరింత పెంచుతామని మంత్రి తెలిపారు. సాధారణంగా జాతర సమయంలో వాహనాలను దూరంగా నిలిపివేస్తారు.. కానీ ఆర్టీసీ బస్సులను మాత్రం భక్తుల సౌకర్యార్థం గద్దెల సమీపం వరకు అనుమతిస్తారు.మేడారం పరిసర ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ములుగులో రూ. 5 కోట్లతో అత్యాధునిక బస్టాండ్‌ను, ఏటూరునాగారంలో రూ. 7 కోట్లతో కొత్త బస్‌డిపోను నిర్మిస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మేడారం జాతరకు వచ్చే మహిళా భక్తులకు కూడా వర్తిస్తుంది. అంటే మహిళలు ఉచితంగా బస్సుల్లో మేడారం చేరుకోవచ్చు. మరోవైపు.. మేడారంలో భక్తులు అమ్మవార్లకు సమర్పించే బెల్లం (బంగారం) విషయంలో కొన్ని ఆంక్షలు అమలులో ఉన్నాయి.గుడుంబా తయారీకి బెల్లం తరలిపోకుండా ఉండాలని ఎక్సైజ్ అధికారులు ఆధార్ కార్డు వివరాలు అడుగుతున్నారు. దీనివల్ల కొన్ని చోట్ల భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత శనివారం ఒక్కరోజే సుమారు 2 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకోవడం జాతర విశిష్టతను చాటుతోంది. ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయం ఈ జాతరపై సమగ్ర పరిశోధన చేయాలని నిర్ణయించింది.



# అంత పెద్ద శిక్షా.. ఆవేదనలో ఖమ్మం టీచర్

**ఖమ్మం, జనవరి28( వెలుతురు):**

ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ టీచర్ గౌతమి ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వ్యవహారం వివాదాస్పదమైంది. పాఠశాల పనివేళల్లో పాఠాలు చెప్పకుండా.. ప్రైవేటు సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ వీడియోలు తీసినందుకు అధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. ఈ చర్యపై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనవుతూ మరో వీడియో విడుదల చేశారు. 'నేనేమీ గంజాయి అమ్మలేదు, ఎవరినీ చంపలేదు.. తెలియక చేసిన తప్పుకు ఇంతలా ట్రోలింగ్ చేస్తారా?" అంటూ కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్య చేసుకోవాలన్నంత బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠినంగా ఉంటామని అధికారులు హెచ్చరించగా.. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సోషల్ మీడియా మోజులో పడటం సరికాదని నెటిజన్లుఅభిప్రాయపడుతున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల గదిని సోషల్ మీడియా వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయురాలు గౌతమి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే కారణంతో విద్యాశాఖ అధికారుల నుంచి కఠిన చర్యలు ఎదుర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు ఎలాంటి ప్రైవేటు వ్యాపార ప్రకటనల్లో నటించకూడదు. కానీ.. గౌతమి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పలు ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ రీల్స్ చేశారనే ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా పాఠశాల పని వేళల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సోషల్ మీడియా పనుల్లో నిమగ్నమవ్వడంపై ఉన్నతాధికారులు గతంలోనే ఆమెను హెచ్చరించారు. అయినప్పటికీ ఆమె తీరులో మార్పు రాకపోవడంతో.. విధి నిర్వహణలో క్రమశిక్షణారాహిత్యం కింద ఆమెను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెన్షన్ వార్త బయటకు వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న విపరీతమైన ట్రోలింగ్‌పై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాజాగా ఆమె మరో వీడియో విడుదల చేస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. 'నేనేమైనా గంజాయి విక్రయించానా..? లేక ఎవరినైనా హత్య చేశానా..? కేవలం తెలియక చేసిన చిన్న తప్పుకే నన్ను ఇంతలా అవమానిస్తారా..? అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.తనపై వస్తున్న విమర్శలను తట్టుకోలేకపోతున్నానని.. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తప్పును క్షమించి తనకు మరో అవకాశం ఇవ్వాలని ఆమె అధికారులను వేడుకున్నారు. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ విధులను గాలికి వదిలేయడం తప్పని కొందరు అంటుంటే.. ఆమె ఆవేదనను గమనించి మానవతా దృక్పథంతో క్షమించాలని మరికొందరు కోరుతున్నారు. ఏదేమైనా.. విద్యావ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు సామాజిక మాధ్యమాల వినియోగంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ ఘటన ఒక పాఠంగా నిలిచింది.



# కాంగ్రెస్ ట్రాప్ లో గులాబీ దళం

**హైదరాబాద్, జనవరి28( వెలుతురు):**

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఊహించని వ్యూహంతో ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌ను ఊపిరాడనీయకుండా చేస్తోంది. ఒకవైపు వరుస కేసులు, విచారణలు, నోటీసులతో బీఆర్ఎస్ అగ్రనేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తూనే, మరోవైపు మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన శ్రేణులను సిద్ధం చేసేసింది. గులాబీ దళం ఆత్మరక్షణలో పడి ఉన్న సమయంలోనే, హస్తం పార్టీ అగ్రనేతలు గ్రౌండ్ లెవల్‌లో అభ్యర్థుల ఎంపికను, వ్యూహరచనను సైలెంటుగా పూర్తి చేసుకుంటున్నారు.బీఆర్‌ఎస్‌ను కాంగ్రెస్ ఒక పక్కా ట్రాప్ లోకి లాగేసినట్లు కనిపిస్తోంది. అగ్రనేతలంతా న్యాయపరమైన చిక్కులు, విచారణల నుంచి ఎలా బయటపడాలనే దానిపైనే దృష్టి పెట్టడంతో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని గాలికొదిలేశారు. దీనివల్ల కిందిస్థాయి నాయకులకు సరైన దిశానిర్దేశం కరువైంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అత్యవసరమైన ఆర్థిక సాయం విషయంలో కూడా పార్టీ అగ్రనేతల నుంచి ఎలాంటి హామీ అందకపోవడం, కేడర్‌లో నైరాశ్యాన్ని నింపుతోంది. అంతా మీరే చూసుకోండి అని కిందిస్థాయి నేతలకు వదిలేయడం, పరోక్షంగా వారిని నిస్సహాయులను చేయడమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడనుంది. ఫిబ్రవరి రెండో వారం నాటికే ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యేలా ప్రభుత్వం పావులు కదుపుతోంది. తీరా షెడ్యూల్ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ మేల్కొన్నా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. కాంగ్రెస్ అప్పటికే అభ్యర్థుల ఖరారు, ప్రచార పర్వంలో ముందుండగా, బీఆర్ఎస్ మాత్రం ఆఖరి నిమిషంలో అభ్యర్థుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. కేడర్‌ను సమన్వయం చేసుకునే సమయం కూడా వారికి చిక్కనివ్వకుండా కాంగ్రెస్ తన వ్యూహాన్ని అమలు చేస్తోంది.

ఈ ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ అగ్రనేతలు వార్డులు, కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో కూడా వ్యక్తిగత ఆసక్తి చూపిస్తూ బాధ్యతలు పంచుకున్నారు. కానీ, బీఆర్ఎస్ అగ్రనేతలు మాత్రం కోర్టులు, నోటీసుల చుట్టూ తిరుగుతుండటంతో పార్టీ క్యాడర్ కు దిశానిర్దేశం లేకుండా పోయింది. తాము రాజకీయం కంటే కేసులకే ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చిందని, కాంగ్రెస్ తమను తెలివిగా బుక్ చేసిందని బీఆర్ఎస్ గ్రహించే లోపే ఎన్నికలు ముగిసిపోతాయి. శత్రువును యుద్ధరంగంలో కాకుండా, ఆలోచనల్లోనే ఓడించాలి అన్నట్లుగా కాంగ్రెస్ వేసిన ఈ ఎత్తుగడ బీఆర్ఎస్‌ను కోలుకోలేని దెబ్బ తీసేలా ఉంది. ఒక పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతున్న ఈ పరిణామాలు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలకు దారితీసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

## జంపన్న వాగుగా మారిన సంపెంగ వాగు

**- నదిలో స్నానం ఆచరించడం ఆనవాయితీ**



**ములుగు,జనవరి 28( వెలుతురు):**
జంపన్న వాగుకు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత మాత్రమే కాదు, అద్భుతమైన వీరగాథ కూడా ఉంది. ఒకప్పుడు దీనిని సంపెంగ వాగు అని పిలిచేవారు. 13వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడి కాలంలో, గిరిజనులు కరువు కారణంగా కప్పం కట్టలేకపోవడంతో కాకతీయ సైన్యం మేడారంపై దాడి చేసింది. ఆ భీకర యుద్ధంలో సమ్మక్క భర్త పగిడిద్ద రాజు, కుమార్తె సారలమ్మ, అల్లుడు గోవిందరాజులు వీరమరణం పొందారు. తల్లి సమ్మక్కతో కలిసి యుద్ధం చేసిన కుమారుడు జంపన్న తీవ్రంగా గాయపడ్డాడు. శత్రువుల చేతిలో చిక్కడం ఇష్టం లేక, ఆయన ఈ సంపెంగ వాగులోకి దూకి ఆత్మార్పణం చేసుకున్నాడు. జంపన్న చిందించిన రక్తధారల వల్లే వాగు నీరు ఎరుపు రంగులో ఉంటుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. నాటి నుంచి జంపన్న వీరత్వానికి గుర్తుగా ఈ వాగుకు 'జంపన్న వాగు' అనే పేరు స్థిరపడిపోయింది. ప్రస్తుతం జంపన్న వాగు భక్తుల రాకతో సందడిగా ఉంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడే బస చేస్తూ, వాగు జలాలను పవిత్రంగా భావించి నెత్తిన చల్లుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం , అధికారులు జంపన్న వాగు వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు గ్దదెలపైకి చేరుకునే సమయం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ వాగులో స్నానం చేస్తే తమ బాధలన్నీ తొలగిపోయి, అమ్మవార్ల ఆశీస్సులు లభిస్తాయని భక్తులు నమ్ముతారు.

## తక్కువ సమయంలో దర్శనం

**- క్యూ లైన్ ఇబ్బందులు లేవు**

**- జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం**



**ములుగు,జనవరి 28( వెలుతురు):**
శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లో ఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు. క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశర చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గ్దదెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు. భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు.మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

**- భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు**




**ములుగు,జనవరి 28( వెలుతురు):**
శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది.్ ÷ఃడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు.అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణెళి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

# రోజుకో మలుపు తిరుగుతున్న స్వామిజీ, యోగి వివాదం



**లక్నో, జనవరి 28( వెలుతురు):**
ఉత్తర్ ప్రదేశ్‌లో శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద, సీఎం యోగి ఆదిత్యనాథ్ మధ్య వివాదం ముదురుతోంది. మౌని అమావాస్య రోజున ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు వచ్చిన స్వామిజీని అధికారులు అడ్డుకోవడం, పవిత్ర స్నానం చేయలేకపోవడం ఘర్షణకు దారితీసింది. సీఎం వ్యాఖ్యలకు స్వామిజీ కౌంటర్ ఇవ్వగా, యూజీసీ నిబంధనలపై కూడా స్వామిజీ స్పందించారు. ఈ నేపథ్యంలో, సీఎం యోగి, ప్రధానికి మద్దతుగా ఒక అధికారి రాజీనామా చేయడం ఈ వివాదం మరో మలుపు తిరిగింది. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతికి మధ్య జరుగుతున్న వివాదం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. తాజాగా, అయోధ్యకు చెందిన ఒక సీనియర్ అధికారి.. సీఎం యోగి, ప్రధానమంత్రి, రాజ్యాంగానికి మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నానని చెబుతూ తన పదవికి రాజీనామా చేశారు. ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు తన అనుచరులతో త్రివేణి సంగమానికి వచ్చిన స్వామి అవిముక్తేశ్వరానందను అధికారులు అడ్డుకుని, రథం దిగి నడుచుకుంటూ వెళ్లాలని అభ్యంతరం చెప్పిన సంగతి తెలిసిందే. ఇది చిలికి చిలికి గాలివానలా మారినట్టు పోలీసులు సాధువుల మధ్య తోపులాటకు దారితీసింది. ఆ సందర్భంగా రథాన్ని సంగమానికి దూరంగా తీసుకెళ్లడంతో శంకరాచార్య పవిత్ర స్నానం చేయలేకపోయారుదీనిని తనకు జరిగిన అవమానంగా పేర్కొంటూ.. స్వామిజీ అక్కడే తన శిష్యులు, అనుచరులతో కలిసి నిరసనకు దిగారు. ఇది శంకరాచార్య, సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. శంకరాచార్య పేరు ప్రస్తావించకుండానే రామాయణంలో హనుమంతుడిని మోసం చేయడానికి సాధువు వేషం వేసుకున్న 'కాలనేమి' అనే రాక్షసుడిని ఉద్దేశిస్తూ అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. దీనికి కౌంటర్ ఇచ్చిన శంకరాచార్య.. యోగి ప్రస్తుతం రాజకీయ నాయకుడని, తనలాంటి సాధువుల మాదిరిగా మతపరమైన అంశాలకు జోలికి రావద్దని హెచ్చరించారు"రాజకీయ నాయకుడు అయిన ముఖ్యమంత్రి విద్య, ఆరోగ్యం, శాంతిభద్రతలు లేదా రాష్ట్ర శ్రేయస్సు గురించి మాట్లాడటం లేదు. ఆయన కాలనేమి గురించి, మతం, నాస్తికత్వం గురించి మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రి తన రాష్ట్ర శ్రేయస్సు గురించి చర్చించాలి. మతానికి సంబంధించిన విషయాన్ని మత పెద్దలకే వదిలివేయాలి' అని ఆయన అన్నారు.అలాగే, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు, హెల్ప్‌లైన్‌లు, పర్యవేక్షణ బృందాలు ఏర్పాటుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నోటిఫై చేసిన కొత్త నిబంధనల వివాదం జోలికి కూడా శంకరాచార్య వెళ్లారు.ప్రభుత్వ నిబంధనలను జనరల్ కేటగిరీ విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనిపై స్వామిజీ మాట్లాడుతూ'ఏ కులం కూడా సహజంగా అన్యాయం చేయదు.. అన్యాయంగా వ్యవహరించేది వ్యక్తులే. ప్రతి కులంలో మంచి, చెడు రెండు రకాల వ్యక్తులు ఉంటారు. ఒక వ్యక్తి అన్యాయం చేయవచ్చు, కానీ మొత్తంగా ఏ కులాన్ని న్యాయంగా లేదా అన్యాయంగా ముద్ర వేయకూడదు. ఒక కులాన్ని మరొక కులానికి వ్యతిరేకంగా నిలబెట్టడం ద్వారా, మీరు తప్పుదారిలో వెళ్తున్నారు.. ఇది హిందూ మతానికి చాలా హాని కలిగించవచ్చు. కాబట్టి, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంగళవారం రాజీనామా చేసిన అయోధ్య డిప్యూటీ జీఎస్టీ కమిషనర్ ప్రశాంత్ కుమార్ సింగ్.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , ప్రధాని మోదీ, ఇతరులకు జరిగిన అవమానాన్ని తాను సహించలేనని ఆయన పేర్కొన్నారు. 'ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి, హోంమంత్రికి, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మద్దతుగా, ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలకు అనుగుణంగా నేను రాజీనామా చేశాను. సమాజాన్ని విభజించే లక్ష్యంతో అవిముక్తేశ్వరానంద చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి' అని సింగ్ అన్నారు.ముఖ్యమంత్రిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. 'ఈ ప్రభుత్వానికి నేను రుణపడి ఉన్నాను.. రోబోలా కేవలం జీతం తీసుకోవడం నా విధి కాదు. యోగి ఆదిత్యనాథ్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, ఈ అవమానాన్ని నేను సహించలేను' అని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ వ్యాఖ్యానించారు. యూజీసీ అంశంపై రాజకీయాలు చేయడం తనను బాధించిందని, రాజీనామా ఆమోదం తర్వాత సామాజిక సేవను మొదలుపెడతానని తెలిపారు.

## బెంగాల్ పై కమలం గురి



**న్యూఢిల్లీ, జనవరి 28( వెలుతురు):**
2026లో జరిగే ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో బీజేపీకి అత్యంత కీలకమైన రాష్ట్రం పశ్చిమ బెంగాల్. 2021లో బీజేపీ కేవలం 76 సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా పోరాడింది. సీఎం మమతా బెనర్జీని ఓడించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లు సాధించలేదు. 15 ఏళ్లుగా బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముస్లిం ఓటర్లకు అండగా ఉంటూ హిందువులకు దూరంగా ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తోంది. జేపీ నడ్డా నేతృత్వంలో రాష్ట్ర వ్యూహం రూపొందించారు.ఈ క్రమంలో జేపీ.నడ్డా బెంగాల్ కీలక సమావేశం నిర్వహించారు. విభేదాలు తొలగించే ప్రయత్నం చేశారు. కీలక బాధ్యలు అప్పగించారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆయుష్మాన్ భారత్, జీ రామ్‌జీ అమలవుతాయి. ఈ అంశాన్ని బెంగాల్ ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నడ్డా మార్గదర్శకత్వంలో వచ్చిన మరో కీలకం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూలో బీజేపీ ఓట్లు తొలగకుండా చూశారు. నవంబర్ 24న బీజేపీ మొత్తం రాష్ట్రాన్ని ఐదు కీలక జోన్లుగా విభజించింది. ప్రతీ జోన్‌కు ఒక సంఘటన కార్యదర్శిని నియమించింది. వీరు స్థానిక నాయకులను కలుపుకుని విస్తృతంగా తిరుగుతూ పనిచేస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన పవన్ రాణాకు బెంగాల్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు.ప్రతీ నియోజకవర్గానికి ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా చేసి, ప్రతి జోన్‌కు సంఘటన కార్యదర్శి నియమించారు. ఢిల్లీ ఎన్నికల హీరో పవన్ రాణాను బెంగాల్‌లో బాధ్యతలు ఇచ్చారు. కోల్‌కతా, దక్షిణ బెంగాల్ (24 పర్గణాలు)లో సీట్లు పెంచాలని లక్ష్యం. 15 ఏళ్ల అధికారంలో మమతా ప్రభుత్వం ముస్లిం ఓట్లపై ఆధారపడి హిందువులను కంగోరు చేసిందని ఆరోపణ. విలేజ్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఓటర్లను ఆకర్షిస్తోంది. 2021లో బీజేపీ 76 సీట్లకు ఆగినా, ప్రభుత్వ ఏర్పాటు కలిగలేదు.ముఖ్యంగా బీజేపీ దృష్టి కోల్‌కతా, దక్షిణ బెంగాల్‌పై ఎక్కువగా ఉంది. నార్త్, సౌత్ 24 పరగణాల్లో 64 సీట్లు ఉంటాయి. 2016లో బీజేఈ కేవలం ఒక సీటు, 2021 ఐదు సీట్లు గెలిచింది. ఇక్కడ సీట్లు పెంచాలని బీజేపీ భావిస్తోంది. కోల్‌కతా మెట్రోపాలిటన్ ఏరియాల్లో 2016, 2021లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈ ఏరియాను కూడా ప్రత్యేకంగా పనిచేస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు విలేజ్ వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తోంది. వెల్ఫేర్ కమిటీ పేరుతో వెయ్యి మందిని నియమించింది. దానిని అధిగమించి బీజేపీ అధికారంలోకి రావాలని భావిస్తోంది. ఇక కేరళ, తమిళనాడులో బీజేపీకి బాగా టఫ్ పోటీ ఉంటుంది. అస్సాం, పుదుచ్చేరీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. మళ్లీ గెలిచే అవకాశం ఉంది. అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న ఏకైక రాష్ట్రం పశ్చిమబెంగాల్. అందుకే ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తోంది.ప్రజల అసంతృప్తి, విభేదాలు తొలగించిన నడ్డా వ్యూహం బీజేపీకి అనుకూలం. 24 పర్గణాలు, కోల్‌కతాలో సీట్లు పెరిగితే అధికార మార్పు సాధ్యమే. తృణమూల్ వెల్ఫేర్ ప్లాన్లు సవాలు, కానీ బీజేపీ కేంద్ర పథకాల ప్రచారంతో ఆధిపత్యం స్థాపించవచ్చు. ఇది 2026 ఎన్నికల్లో బీజేపీకి కీలక విజయానికి దారితీస్తుంది.

# తెలంగాణ బరిలో ఎవరికి వారే... మిత్రపక్షాల మధ్య బేధాలు




**హైదరాబాద్, జనవరి 28( వెలుతురు):**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల వేళ జనసేన పార్టీ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జనసేన పార్టీ ఒంటరిగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి నేతృత్వంలో పార్టీ ఇప్పటికే దూకుడు పెంచింది. బుధవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుండటంతో, పార్టీ అభ్యర్థుల ఎంపికను దాదాపు పూర్తి చేసింది. ఇప్పటికే ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన పార్టీ బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. ఏపీలో అద్భుతమైన స్ట్రైక్ రేట్ సాధించిన జోష్‌తో, తెలంగాణలోనూ తన సత్తా చాటాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారుజాతీయ స్థాయిలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన, తెలంగాణలో మాత్రం బీజేపీని కాదని ఒంటరిగా ముందుకు వెళ్లడం ఆశ్చర్యపరుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుతో పోటీ చేసిన ఈ రెండు పార్టీలు, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల విషయంలో పరస్పరం దూరంగా ఉంటున్నాయి. బీజేపీ సైతం జనసేన పోటీపై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం, పొత్తుల గురించి ప్రస్తావించకపోవడం చూస్తుంటే.. కమలం పార్టీ కూడా ప్రస్తుతానికి ఒంటరి పోరుకే మొగ్గు చూపుతున్నట్లు అర్థమవుతోంది.జనసేన పోటీ ప్రధానంగా బీజేపీ ఓట్లకు గండి కొట్టే అవకాశం ఉంది. తెలంగాణలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీజేపీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఇప్పుడు అదే పట్టణ ఓటర్లలో పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఇమేజ్, ముఖ్యంగా యువతలో ఉన్న క్రేజ్ కారణంగా ఓట్లు చీలిపోయే ప్రమాదం కనిపిస్తోంది. జనసేన చీల్చే కొద్దిపాటి ఓట్లయినా అది పరోక్షంగా అధికార కాంగ్రెస్ లేదా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు లాభం చేకూర్చే అవకాశం ఉంది. ఒకవేళ జనసేన తన బలాన్ని నిరూపించుకుంటే, భవిష్యత్తులో తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ఈ ఎన్నికలు పునాదిగా మారతాయి.జనసేన వ్యూహం కేవలం ఓట్లు చీల్చడమే కాదని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవడమే ప్రథమ లక్ష్యమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఏపీలో అధికారంలో ఉన్న తమ పార్టీ ఇమేజ్ కీలక మున్సిపాలిటీలు, ఖమ్మం, నిజామాబాద్ వంటి చోట్ల తమకు కలిసి వస్తుందని వారు ఆశిస్తున్నారు. బీజేపీతో పొత్తు లేకపోవడం వల్ల ఆ పార్టీ అసంతృప్త నేతలు కూడా జనసేన వైపు చూసే అవకాశం ఉందని చెబుతున్నారు. బీజేపీ నాయకత్వం మాత్రం జనసేన ప్రభావం పెద్దగా ఉండదని భావిస్తోంది. అయినప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో చీలిపోయే ప్రతి ఓటు గెలుపోటములను తలకిందులు చేసే అవకాశం ఉన్న మున్సిపల్ పోరులో, జనసేన సై అనడం బీజేపీకి మింగుడుపడని విషయమే. ఈ ఫ్రెండ్లీ కాంటెస్ట్ ' మున్సిపల్ ఫలితాల తర్వాత తెలంగాణలో ఎన్డీఏ భవిష్యత్తును ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అయితే బీజేపీ నేతలు విజ్ఞప్తి చేశారన్న కారణంగా పోటీ నుంచి విరమించుకున్నారు. ఈ సారి అలా నామినేషన్లు వేసిన తర్వాత ఉపసంహరించుకునే అవకాశం ఉండదని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

## కాంట్రావర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న చిన్మయి...



**హైదరాబాద్, జనవరి 28( వెలుతురు):**
సినిమా ఇండస్ట్రీలో మన పని మనం చేసుకుంటూ ముందుకు సాగితే అందరికి మంచిది. అలా కాదని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ మనకు అవసరం ఉన్నా లేకపోయినా ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకొని వాళ్ళు చేసే కామెంట్స్ కి రియాక్ట్ అవ్వడం వల్ల ప్రేక్షకుల దృష్టిలో బ్యాడ్ నేమ్ ని మూట కట్టుకొనే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లో ఎలాంటి కాంట్రవర్సీ లేనివారికే అవకాశాలు వస్తాయి. ఇక సింగర్ చిన్మయి విషయానికి వస్తే సినిమా ఇండస్ట్రీ గురించి గాని, లేడీస్ కి సంబంధించిన విషయాల్లో గాని ఆమె చాలా తొందరగా రియాక్ట్ అవుతుంది. ఇక రీసెంట్ గా శివాజీ హీరోయిన్స్ డ్రస్సుల గురించి మాట్లాడినప్పుడు ఆమె పలు రకాల కామెంట్లు చేసింది. ఆమె మీద పలు విమర్శలు రావడంతో కామ్ అయిపోయింది. ప్రస్తుతం చిరంజీవి సైతం రీసెంట్ గా ఒక ఈవెంట్లో ఇండస్ట్రీ అందరిని ఆదరిస్తుంది. ఓన్ టాలెంట్ ని ప్రదర్శిస్తూ ముందుకు సాగాలి, కాస్టింగ్ కౌచ్ లు ఉండవు. మనం మన లక్ష్యం మీద ఫోకస్ పెట్టి ముందుకు సాగితే మనల్ని ఎవరూ ఆపలేరు అంటూ ఆయన కామెంట్స్ చేశారు.దానికి చిన్మయి కౌంటర్ ఇస్తూ ఇండస్ట్రీలో చాలామంది కాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్క అమ్మాయికి అవకాశం రావాలంటే కాస్టింగ్ కౌచ్ పేరుతో చాలా రకాలుగా వాళ్లను వేధిస్తున్నారు అంటూ ఆమె కౌంటర్ అయితే ఇచ్చింది. దీని మీద నెటిజన్లు సైతం విమర్శలు చేస్తున్నారు.చిరంజీవి మాట్లాడింది ఏమిటి నువ్వు చెప్పిన సమాధానం ఏంటి నీ సంకల్పం గట్టిదైతే నువ్వు టాప్ లెవెల్ కి వెళ్ళిపోతావు. అంటూ చిరంజీవి చెబితే నువ్వు మాత్రం ఎంత టాలెంట్ ఉన్నా కాస్టింగ్ కౌచ్ లు ఎదుర్కోక తప్పదు అంటూ మాట్లాడడం సరైనది కాదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.అయిన అవసరం ఉన్నా లేకున్నా ప్రతి విషయంలో నువ్వు తల ఎందుకు తలదూరుస్తున్నావ్ అంటు చిన్మాయి ని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు?ఇక ఇప్పటికైనా చిన్మయి తన వైఖరిని మార్చుకొని ముందుకు సాగితే మంచిది. లేకపోతే ఆమెకు ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చే ఛాన్సులైతే లేవు

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## పెళ్లి చూపుల నుంచి నేటి వరకు
### ఒత్తిడి తట్టుకుంటూనే ఉన్నా: తరుణ్ భాస్కర్



తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఈషా రెబ్బ నటించగా, యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించ బడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలను కుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. 'పెళ్లి చూపులు' నాటి ఆందోళనల నుండి నేడు 'ఓం శాంతి శాంతి శాంతిః' వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేందప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అడూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అడూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.




## బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు.

ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.

## అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు. సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఓం‌శాంతి మూవీకి కపుల్స్‌కు ఆఫర్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా శుక్రవారం విడుదల కానుంది. గురువారం ప్రదర్శించనున్న పెయిడ్ ప్రీమియర్స్ టికెట్లపై చిత్ర బృందం.. కపుల్స్‌కు ఆఫర్ ప్రకటించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ వివరాలివీ..మరోవైపు, తక్కువ ధరకే తమ సినిమాని చూడొచ్చంటూ రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99? జీఎస్టీ; మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 జీఎస్టీ. అహంకారం కగిలిన భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో దర్శకుడు ఏఆర్ సజీవ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'పెళ్లిచూపులు', 'ఈ నగరానికి ఏమైంది' తదితర చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన తొలి సినిమా ఇది.





## సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి.




## అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న 'ఎనిబిసనీటబీఇ। ఓ÷ూబ।'÷బి వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.




## కొత్త అనకొండ.. ఓటీటీకి వచ్చేసింది!

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 28 :** ఓ హాలీవుడ్ యాక్షన్ అడ్వంచర్ కామెడీ చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. గత నెల డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లకు వచ్చి నవ్వులు పూయించి విజయం సాధించిన అనకొండ ఇప్పుడు సడన్‌గా ఓటీటీకి వచ్చేసింది. సుమారు రూ.869 కోట్లతో రూపొందించిన ఈ చిత్రం రూ.1171 కోట్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ఈ సిరీస్‌లో 2004లో చివరి చిత్రం రాగా తిరిగి 21 ఏండ్ల తర్వాత ఈ మూవీ వచ్చింది.ఔట్ అండ్ ఔట్ కామెడీగా రూపొందించిన ఈ మూవీలో మధ్యలో వచ్చే అడ్వంచరస్ సన్నివేశాలు సైతం ఆకట్టుకుంటాయి.




ఇప్పుడు ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఇంగ్లిష్‌తో పాటు తెలుగు ఇతర భాషల్లోనూ అందుబాటులోకి వచ్చింది. అయితే ఇండియా మినహా ఇతర దేశాల్లో ఈ చిత్రం రెంట్ పద్ధతిలో స్ట్రీమింగ్‌కు రాగా ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియాలో ఓటీటీకి రానుంది. అయితే. ఇప్పటికే పలు థర్డ్ పార్టీ యాప్స్, ఫ్రీ వెబ్ సైట్లలోనూ వచ్చేసింది. హాలీవుడ్ సినిమాలు ముఖ్యంగా అనకొండలను ఇష్టపడే వారు ఈ సినిమాను హాయిగా చూసేయవచ్చు.

# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

**- సరళంగా,సురక్షితంగా ఉండేలా చర్యలు**




**న్యూఢిల్లీ,జనవరి28( వెలుతురు):** కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం ఢిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొ÷ల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

# అజిత్ విమాన ప్రమాదంలో కుట్ర కోణం

**- సుప్రీం పర్యవేక్షనలో దర్యాప్తు జరగాలి**

**- బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు**



**కోల్‌కతా,జనవరి28( వెలుతురు):** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ మృతిలో కుట్రకోణం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దేశంలో రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అజిత్ మృతి చెందిన వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ అన్నారు. బీజేపీని వీడాలని ఆయన ఆలోచిస్తున్నారని ఇటీవల జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ నాయకులకు సైతం భద్రత లేకుండా పోతోందన్నారు. ఈ ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మాత్రమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద మాత్రమే తమకు నమ్మకం ఉందని, మరో ఇతర దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం లేదని, దర్యాప్తు సంస్థలు తమ స్వేచ్ఛ కోల్పోయాయని ఆరోపించారు. కాగా, బారామతి విమాన ప్రమాదంపై విచారణ జరిపించాలని పలువురు రాజకీయ నేతలు సైతం డిమాండ్ చేశారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ ఇందుకు దారితీసిన ప్రమాద ఘనటపై పారదర్శకమైన దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, వంచిత్ బహుజన్ అఘాడి నేత ప్రకాష్ అంబేద్కర్ తదితరులు కోరారు.

# కల్తీ నెయ్యిపై జగన్ బుకాయింపు

**- నిజనిర్ధారణ జరిగాక కూడా తప్పదోవ పట్టించే ప్రకటనలు**

**- సహచర మంత్రులతో సంభాషణలో లోకేశ్ అగ్రహం**

**అమరావతి,జనవరి 28 ( వెలుతురు):**



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాపాపం చేసి కూడా బుకాయించు కోవటం జగన్ కే చెల్లిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేబినేట్‌కు ముందు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో లోకేశ్ అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావించారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్‌పై ఫైర్ అయ్యారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. వందలకోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి భాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడదామని మంత్రులతో జరిగిన సమావేశంలో నారా లోకేశ్ సూచించారు. ఃూగా.. తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఇటీవల తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ చార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు కూడా ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించారని సిట్ దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే.

# నేడు భీష్మ ఏకాదశి

**- విష్ణు సహస్రనామాలు బోధించిన శుభదినం**





**తిరుమల,జనవరి28( వెలుతురు):** మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి. భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది. దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజునే ఏకాదశి వ్రతం ఆచరించడం, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉండి పొయ్యాడు. ఎక్కడి వాళ్ళు వారి వారి రాజ్యాలకు వెళ్ళి పోయారు. సుమారు నెల రోజులు గడిచాయి, పాండవులు శ్రీకృష్ణుడు సల్లాపాలు ఆడుకొనే ఒక సమయంలో ఒక నాడు హటాత్తుగా శ్రీకృష్ణుడు పాండవులతో మాట్లాడుతూ ఆగిపోయాడు. పాండవులకు గాబరా వేసింది. ఏమైంది అని శ్రీకృష్ణుడిని అడిగారు. శ్రీకృష్ణుడు వారికి సమాధానం చెబుతూ 'మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః' కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించు కుంటున్నాడు. అందుకే నామనస్సు అక్కడికి వెళ్ళి పోయింది. 'హే పాండవులారా! బయలుదేరండి, భీష్ముడి దగ్గరికి. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మాలను అవపోశణం పట్టినవాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకలింపు చేసిన మహనీయుడు. మానవాళి తరించడానికి కావల్సిన మార్గాలను స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపజేయడం ఎట్లానో అవగతం చేసుకొన్న మహనీయుడు. ధర్మ విషయంలో ఏ సంశయాలు ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు. ఆయన దేహం నుండి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతుంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని భీష్మ పితామహుడి వద్దకు తీసుకు వచ్చాడు. భీష్ముడు సుమారు నెలన్నర నుండి అంపశయ్యపైనే ఉన్నాడు. స్వచ్ఛంద మరణం తెచ్చుకోగలడు, కాని ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపొయ్యాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు. ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలచుకుంటున్నాడు. మనస్సులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించు కోగలిగేవాడు ఆయన. తన హృదయ మందిరంలోనే శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు ఆయన. భీష్ముడు తనకి 'మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహ్రుత్ గతిః గమ్యం సర్వం నారాయణః' అని అనుకున్న మహనీయుడు. ఆయనకు సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. అందుకు ఆయన ఏనాడు మరణించినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు. చేసిన ప్రతి దోషం శరీరం పైనే రాసి ఉంటుందట! అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట. ఏ దోషం చేసాడాయన ? ద్రౌపతికి సభామధ్యంలో అవమానం జరుగుతుంటే ఏం చేయలేక పోయాడు. భగవత్ భక్తురాలికి అవమానం జరుగుతుంటే చూస్తు కూర్చుండి పోయాడు. ద్రౌపతికి శ్రీకృష్ణుడంటే అత్యంత ప్రేమ. తన గురువు వసిష్ఠులవారు చెప్పారట 'మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యః భగవాన్ హరిః' హే ద్రౌపతి! ఇత్రులు ఎవ్వరు తొలగించని ఆపద వచ్చినప్పుడు శ్రీహరిని స్మరించుకో అని. భీష్మ పితామహుడు ఆనాడు ధర్మరాజుకు తలెత్తిన సందేహాలను తీరుస్తుంటే, ప్రక్కనే ఉన్న ద్రౌపతి నవ్వుతూ 'తాతా! ఆనాడు నాకు అవమానం జరుగుంటే ఏమైయ్యాయి ధర్మాలు' అని అడిగిందట. అందుకు భీష్ముడు 'అవును ద్రౌపతి! నా దేహం దుర్యోదనుడి ఉప్పు తిన్నది, నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు నీకు అవమానం జరుగుతుందని, కానీ నా దేహం నా మాట వినలేదు. అంతటి ఘోర పాపం చేసాను కనక, ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాల్లూ అంపశయ్యపై పడి ఉన్నాను'అని చెప్పాడు.శ్రీకృష్ణుడు వరం ఇచ్చి, భీష్ముడి ద్వారా ధర్మ సారాన్ని పాండవులకు ఉపదేశం చేయించాడు. భగవద్గీత శ్రీకృష్ణుడు నేరుగా చెప్పాడు, శ్రీవిష్ణు సహస్రనామాల్ని భీష్ముడి ద్వారా చెప్పించాడు. అందుకే శ్రీవిష్ణు సహస్రనామాల వల్ల సులభంగా తరించ వీలు ఉంది. ముఖ్యంగా విష్ణు సహస్ర నామ జపం, ధ్యానం వల్ల భయం తొలగుతుంది, శుభం కలుగుతుంది.

# మేడారం జాతరలో జనసందడి

**- గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం**

**-భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**



**ములుగు,జనవరి 28( వెలుతురు):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శు క్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క – సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గ్దదెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు.మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్ఠించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు



సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## ఎసిబికి చిక్కిన నార్నూర్ ఎ.ఇ. శ్రీకాంత్ డిస్మిస్

**- వినీతికి పాల్పడితే కటకటాలే...బ్లాక్ లిస్టులో వివరాలు**

**- హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. వి. పి. గౌతం**



**హైదరాబాద్,జనవరి28( వెలుతురు):** విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడి, లంచం తీసుకుంటూ పట్టుబడిన ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల అవుట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ ను ఉద్యోగంలో నుంచి తొలగించామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఇతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు, భవిష్యత్తులో ఎక్కడా ఉద్యోగం రాకుండా వివరాలను బ్లాక్ లిస్టులో పెడుతున్నట్లు ప్రకటించారు. శ్రీకాంత్ గత ఏడాది మే నెల నుంచి విధులను నిర్వహిస్తూ మంగళవారం నాడు నార్నూర్ లో ఇందిరమ్మ లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసి, రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. బిల్లుల విడుదల నిమిత్తం ఇండ్ల ఫోటోలు అప్ లోడ్ చేయడానికి అధికారులెవరైనా నిరాకరిస్తే, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా లబ్దిదారులే స్వయంగా పోటోలను అప్ లోడ్ చేసుకోవచ్చని ఎండి సూచించారు. లబ్దిదారులు తమ మొబైల్ ఫోన్ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో తమ ఫోన్ నెంబరుతో లబ్దిదారుగా లాగిన్ అయిన తరువాత డ్యాష్ బోర్డులో వారికి సంబంధించిన వివరాలన్నీ కనిపిస్తాయి. ఇంటికి సంబంధించి 'క్యాప్చర్ స్టేజ్ వైజ్ ఫోటో గ్రాఫ్స్' అని ఇంటి నిర్మాణపు దశలు ఉంటాయి. అందులో గ్రౌండింగ్, బేస్ మెంట్ , వాలింగ్, శ్లాబ్ లెయిడ్ , కంప్లీషన్ అని ఉంటాయి. వాటిలో ఏ దశ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుందో దానిపై క్లిక్ చేసి, ఆ దశకు తగినట్లుగా నిర్దేశిరచిన వివరాలను పొందుపరుస్తూ, ఇంటి ఫోటోలను తీసి లబ్దిదారులే స్వయంగా అప్ లోడ్ చేయవచ్చు.పేదలకు శాశ్వతమైన లబ్ది చేకూర్చే బృహత్తరమైన సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడుతూ, లంచాలను డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎండి గౌతం స్పష్టం చేశారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న వారు జైలుకు వెళ్లడమే కాకుండా, తదుపరి వారికి ఎక్కడా ఉద్యోగాలు లభించవని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ సిబ్బంది అయినా, డిప్యూటేషన్ పై వచ్చిన వారైనా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అయినా ,అవినీతికి పాల్బడితే కేసులు ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశంలో ప్రజలకు ఏమైనా ఫిర్యాదులుంటే 1800 599 5991 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని కోరారు.

## వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం

**- పోలీస్ పహారా మధ్య జగన్ ప్రారంభోత్సవం**

**- వైకాపా విమర్శలపై పవర్ పాయింటం ప్రజెంటేషన్**

**- ఆధారాలతో సహా వివరించిన మంత్రి నిమ్మల**



**అమరావతి,జనవరి28( వెలుతురు):** వెలిగొండ పనులు పూర్తి కాకుండానే అప్పట్లో జగన్ ప్రారంభించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలీసుల పహారా మధ్య జాతికి అంకితం చేశారన్నారు. నిర్వాసితులను అడ్డుకుని మరీ వెలిగొండను జగన్ ప్రారంభించారని తెలిపారు. అప్పటి పరిస్థితులు చూసిన ఎవరికైనా వెలిగొండ పూర్తి కాలేదని అర్థమైందన్నారు. ఈ ఏడాదిలోగా వెలిగొండ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైకాపా నేతలు కామెంట్లు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగులో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో మంత్రి వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి.. వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో నిమ్మల వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. క్రెడిబిలిటీ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు మంత్రి నిమ్మల. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com